ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాత వార్త
గురువారం 8, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు



## మల్లు అనంతరాములుకి ఘన నివాళులు



నివాళులు అర్పించిన మల్లు భట్టివిక్రమార్క దంపతులు

16వ పేజీలో...

## పామాయిల్ చెట్ల పరిహారం పెంపు

# అవాస్తవం

- ఉత్తిత్తి జీఓ లతో సర్కార్ దగా
- భూసేకరణలో పేదకుటుంబాలకు అన్యాయం
- బిఆర్ఎస్ పాలనలో సగటు రైతుకి మొండిచేయి

**సత్తుపల్లి /అశ్వారావుపేట:ప్రభాతవార్త**

సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్-గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణాలకోసం తలపెట్టిన భూసేకరణ సగటు రైతు గుండెల్లో గునపాలు దింపింది. పామాయిల్,మామిడి చెట్లకు ఆంధ్రప్రదేశ్‌లో ఇచ్చినట్లుగా తెలంగాణాలోనూ అవేధరలతో పరిహారం చెల్లిస్తామంటూ గత బిఆర్ఎస్ సర్కార్ ఇచ్చిన మాట నిజం కాదని ఈరోజు తేలిపోయింది. సత్తుపల్లి-అశ్వారావుపేట నియోజకవర్గాల రైతాంగం తాజా పర్యవసానంతో ఆందోళన పడుతున్నది. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి.

**ప్రభుత్వ ఉత్తర్వు ఉత్తిమాటే..**

సత్తుపల్లి మండలానికి దక్షిణంగా ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే మంజూరైన విషయం తెలిసిందే. ఈ భూసేకరణలో అనేకమంది రైతులు తమ భూములను కోల్పోయారు. అదే సమయంలో ఆయా భూముల్లో ఉన్న పామాయిల్-మామిడి చెట్లకు కూడా పరిహారం ఇవ్వాల్సి ఉన్నది. ఐతే తెలంగాణా భూభాగంలో నేషనల్ హైవేస్ వారు వీటికి చాలా తక్కువ రేటు కట్టడంతో ఆందోళన మొదలయింది. 6-15 సంవత్సరాల వయసున్న పామాయిల్ చెట్లకు సయితం కేవలం ఒక్కో చెట్టుకి రూ.812 గా మాత్రమే నిర్ధారించారు.

వివరాలు 2 లో..







## అవిశ్వాసం నెగ్గింది..

# అందలం ఎక్కేది ఎట్లా..!



- డిసిసిబి చైర్మన్ అయ్యేది ఎవరు..!
- డీసీఎంఎస్ చైర్మన్ నేనే అంటున్న శేషగిరిరావు
- కోర్టు స్టే తొలిగేలోపు ఎన్నికల కోడ్ వస్తే..?

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి: ఖమ్మం డిసిసిబి చైర్మన్‌పై అవిశ్వాసం నెగ్గింది.. కానీ ఆయన కోర్టు నుంచి స్టేట్ తెచ్చుకున్నారు.. డీసీఎంఎస్ చైర్మన్‌ను డిస్క్ క్వాలిపై చేశారు.. ఆయన కూడా కోర్టు నుంచి, స్టే తెచ్చుకున్నారు.. డిసిసిబి, డీసీఎంఎస్‌ల పదవికాలం ఇంక మిగిలింది ఒక్క సంవత్సరం మాత్రమే.. ఇదిలా ఉంటే కోర్టులో స్టే తొలగించే లోపు పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. అవిశ్వాసంతో చైర్మన్‌ను తొలగించి, కొత్తవారిని చైర్మన్ చేయాలనుకుంటే తీవ్ర జాప్యం జరుగుతోంది. కొత్తవారు వెంటనే అందలం ఎక్కే అవకాశాలు కనిపించడం లేదు... పరిస్థితి చూస్తుంటే అక్క ఆరాటమే గాని, బావ బతకడు అనే సామెత గుర్తుకొస్తుందని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు..

వివరాలు 2 లో..



# కిం ... కర్తవ్యం ..!

- ఒకరు గెలిచి ప్రతిపక్షంలో
- మరొకరు ఓడి అధికార పార్టీలో
- భద్రాచలం ఓటర్ నాడే వేరప్పా
- భద్రాద్రి భవితవ్యంపై నీలి నీడలు
- రాముని సన్నిధిలో ఇక రాముడే దిక్కు



భద్రాచలం, ప్రభాతవార్త : రాష్ట్రంలో అధికారంలో ఓ పార్టీ ఉంటే ... మరో పార్టీ అభ్యర్థి ఇక్కడ గెలుస్తారు ఇది భద్రాచలంలో ఓ విచిత్రం. గత కొన్నేండ్లుగా ఇదే సీన్ రిపీట్ అవుతోంది. దీంతో భద్రాద్రి భవితవ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. ఈ ప్రాంత ఓటర్ నాడి పసికట్టడం ఎవ్వరి తరం కూడా కావడం లేదు. ఆఖరి క్షణంలో ఇక్కడ నిర్ణయాలు మారిపోతూ ఉంటాయి. అదేంటో మరి ... విచిత్రమైన రాజకీయ పోకడలు. ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా అదే జరిగింది. గత అధికార పార్టీ నుండి పోటీ చేసి గెలిచిన ఎమ్మెల్యే ప్రతిపక్షానికే పరిమితం అయ్యారు. ఓడిన ఎమ్మెల్యే అధికార పార్టీలో ఉన్నారు. "రాముని సన్నిధిలో ఇక రాముడే దిక్కు" అన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

2 లో..





# పామాయిల్ చెట్ల పరిహారం పెంపు అవాస్తవం

మొదటి పేజీ తరువాయి

అదే 10–30ఏళ్ల మామిడికి ఒక్కోదానికి గరిష్ఠంగా రూ.2532 ఇస్తామని అంతకుమించి మావల్ల కాదని చేతులెత్తేశారు. పొరుగున ఉన్న ఎపిలో అక్కడి వారికి మంచి రేట్లు మంజూరు చేశారు. పామాయిల్‌కి రూ.14000లు, మామిడికి రూ.14500లు ఇచ్చారక్కడ. దానికీ దీనికీ ఏదైనా పొంతన ఉన్నదా. ధరల్లో ఎంత వ్యత్యాసం ఉన్నదో కదా. దీంతో సత్తుపల్లి చుట్టుపక్కల రైతాంగం ఏదోఒకటి చేయాలని నిర్ణయించుకుని, ఆనాడు ప్రస్తుత మంత్రి తుమ్మల.నాగేశ్వరరావు వద్ద ఈ ప్రస్తావన తెచ్చింది. ఫిబ్రవరి–2022 లో విజ్ఞాపన పత్రాన్ని అందించారు. దీనిపై స్పందించి, ఎపినుంచి ఉత్తర్వులు తెప్పించుకుని తన పలుకుబడిని ఉపయోగించి, సర్కార్‌ని కదిలించారు. హార్టికల్చర్ ఉన్నతాధికారులు ఫైళ్లు పుటప్ చేశారు. జరగాల్సి న అధికారిక తంతు పూర్తయి, నాటి ఛీఫ్‌సెక్రటరీ సోమేష్‌కుమార్ టేబుల్‌మీదకు దస్త్రాలు చేరాయి. ఇంకేముంది తమ చెట్లకు మంచి రేట్లు వస్తామని రైతాంగమంతా మురిసిపోయింది. ఇదే క్రమంలో అదే నెల 25న నాటి శాసనసభ్యులు సంద్ర.వెంకటవీరయ్య అసెంబ్లీలో ఈ సమస్యపై సుదీర్ఘంగా ప్రసంగించారు. రైతుకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఇక్కడే ట్విస్ట్ చోటుచేసుకున్నట్లు సదాశివునిపాలెం రైతులు కొందరు ప్రబాతవార్తతో మాట్లాడుతూ చెప్పారు. వెంకటవీరయ్య అసెంబ్లీలో మాట్లాడిన మర్నాడు అంటే 26 న రేజర్ల–కొత్తూరు రైతులు కొత్తూరు రైతువేదికలో పాలాభిషేకం చేశారు. దీంతో ఈ పేరు ఎవరో ఒకరికే వస్తుందనుకున్నారో ఏమో.,ధరలు పెంచుతూ జీఓ ఇచ్చినట్లు కేవలం ప్రచారం మాత్రమే నడిచినట్లు వారు వివరించారు. ఆనాటి నుంచీ నేటిదాకా ఇంకేముంది కొత్త రేట్ల జీఓని కెసిఆర్ సర్కార్ ఇచ్చేసిందనే అందరూ అనుకున్నారు. కష్టపడి పెంచుకున్న తమ చెట్లకు సంతృప్తికర గిట్టుబాటు దక్కుతుందని భావించారు. ఇదే విధంగా అశ్వారావుపేట మండలంలో సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ కింద సేకరించిన భూముల రైతులు కూడా ఈ భ్రమల్లో ఉన్నారు. కానీ ఇదంతా వట్టి భూటకమని, అసలు జీఓనే విడుదల కాలేదని, నాటి ముఖ్యమంత్రి ఛాంబర్‌లో దీనికి అంతిమసంస్కారం జరిగిందని బాధితులు ప్రబాతవార్త వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తుమ్మల కృషి అనగానే తిరగబడిందని వారు నొసలు చిట్లించారు. ఇంకా మాకు మంచి ధరలు వస్తాయని ఎదురు చూస్తూ.,ఎంతకూ రాకపోయే సరికి విషయమేంటో తెలుసుకునేందుకు ఖమ్మం లోని ఒక హార్టికల్చర్ అధికారిని సంప్రదించగా విషయం బయటపడిందన్నారు. అసలు జీఓ నే రాలేదని, ఇదంతా వట్టి నాటకమని సెక్రటేరియట్ వర్గాలు ధృవీకరించినట్లు రైతులు వాపోయారు. జీఓ వచ్చిందని పాలకులే గొప్పలు చెప్పుకున్నారు. చూశారా ఎంత మోసం జరిగిందో నంటూ బాధితులు పెదవి విరుస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. ఇప్పుడైనా ఈవిషయంలో న్యాయం చేస్తారో లేదో చూడాలి.

# కిం ... కర్తవ్యం ..!

మొదటి పేజీ తరువాయి





భద్రాచలం అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో ఈ సారి టీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు గెలుపొందిన విషయం విధితమే. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పనిచేసిన పొదెం వీరయ్య ఈ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తొలిసారి టీఆర్ఎస్ అభ్యర్థి ఇక్కడ విజయబావుటా ఎగురవేసినప్పటికి రాష్ట్రంలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పొదెం వీరయ్య గెలుపొందగా .. అప్పుడు రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం రెండవ సారి అదికారంలోకి వచ్చింది. అదేంటో ఇక్కడ ప్రతి సారి ఇదే తంతు సాగుతోంది. భద్రాచలంలో గెలిచిన ఎమ్మెల్యే అభ్యర్థి ప్రతిపక్షానికే పరిమితమవుతుండడంతో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉంటోంది. భద్రాచలం ఎమ్మెల్యేగా ఆనాడు కాంగ్రెస్ తరుపున బరిలో నిలిచిన కుంజా సత్యవతి గెలిచినప్పుడు మాత్రం రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. ఇదొక్కసారే ఇలా జరగగా .. అన్ని సార్లు ప్రతిపక్ష హోదాలోనే ఇక్కడ ఎమ్మెల్యేలు పనిచేయడం గమనార్హం. భద్రాచలం గత ఎమ్మెల్యేగా పనిచేసిన పొదెం వీరయ్యకు మంచి పేరే ఉంది. కానీ ప్రతిపక్షంలో ఉండాల్సి న పరిస్థితి రావడంతో నిధులు తీసుకురావడానికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. తెరాస ప్రభుత్వ హయాంలో భద్రాచలం ఏజెన్సీ అభివృద్ధి ఆనాడు అంతంత మాత్రంగానే ఉందన్న అపవాదు ఉంది. ప్రభుత్వం నుండి నిధులు రాకపోవడంతో స్థానిక నాటి ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఏమీ చేయలేని పరిస్థితి దాపురించింది. ఈ సారి మళ్ళీ పొదెం వీరయ్య గెలుస్తారని, ప్రభుత్వం కూడా కాంగ్రెస్సే వస్తుందని, ఈ అసెంబ్లీ ఎన్నికల ముందు గట్టి వాదన వినిపించింది. కానీ చివరకు నాటకీయ పరిణామంలో బీఆర్ఎస్ తరుపున బరిలో నిలిచిన డా.తెల్లం వెంకట్రావు విజయం సాధించారు. ఆఖరి క్షణంలో అంచనాలు తారుమారు అయ్యాయి. దీనికి అనేక కారణాలు ఉన్నప్పటికి విజయం తెల్లంనే వరించడంతో పొదెం వీరయ్య ఓటమి పాలు కాక తప్పలేదు. ఇక్కడ భారాస అభ్యర్థి డా.తెల్లం గెలవగా అనూహ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. మళ్ళీ భద్రాచలం కథ మొదటికి వచ్చింది. ఈ సారి కూడా అభివృద్ధి అంతేనా అంటూ సర్వత్రా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అయితే వీరయ్య ఓడినప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వంలో సముచిత స్థానం లభిస్తుందని అన్న ప్రచారం హోరెత్తుతోంది. వీరయ్యకు హై కమాండ్ వద్ద మంచి పేరు ఉండడంతో త్వరలోనే ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిని చేస్తారన్న ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది. ఇదే జరిగితే భద్రాచలం అభివృద్ధి ఉంటుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలుపొందిన డా.తెల్లం చివరి వరకు బీఆర్ఎస్‌లోనే కొనసాగుతారా ..? లేక కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటారా ..? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు డా.తెల్లం పావులు కదుపుతున్నారన్న ప్రచారం కూడా ఊపందుకుంది. అయితే ఇటీవల భద్రాచలంలో జరిగిన బీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశం మాత్రం అందుకు భిన్నంగా సాగింది. డా.తెల్లం బీఆర్ఎస్‌ను వీడరు అన్న సంకేతాలు పార్టీ అధిష్టానం పంపించింది. సాక్షాత్తు ఈ సమావేశానికి హాజరైన మాజీ మంత్రి హరీష్‌రావు పార్టీ శ్రేణుల్లో జోష్ నింపారు. ఏదేమైనా డా.తెల్లం కదలికలపై పలువురు ఆసక్తిగా పరిశీలిస్తున్నారు. ఎంపీ ఎన్నికల అనంతరం తెల్లం పార్టీని వీడుతారన్న గుసగుసలు బాగానే వినిపిస్తున్నాయి.

## భద్రాద్రి భవితవ్యంపై నీలి నీడలు

భద్రాచలం నియోజకవర్గం ఇప్పటికే రూపు రేఖలు లేకుండా పోయింది. గత పాలకుల పుణ్యమా అని ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న భద్రగిరి ప్రస్తుతం సమస్యలతో సతమతమవుతోంది. ముంపు విభజన పేరుతో భద్రాచల నియోజకవర్గాన్ని ముక్కలు ముక్కలు చేసేశారు. భద్రాచలం పట్టణం తప్ప రూరల్ ప్రాంతం, కూనవరం, వీ.ఆర్.పురం, చింతూరు మండలాలను ఆంధ్రలో కలిపేశారు. వెంకటాపురం, వాజేడు మండలాలను ములుగు జిల్లాలో కలిపారు. భద్రాచలం పట్టణం ఒక్కటే ఉండడంతో మండలం కూడా కోల్పోయింది. భద్రాచలం దివ్యక్షేత్రం పంచాయతీనా..? లేక మున్సిపాలిటీనా ..? తేలకపోవడంతో ఇక్కడ కనీసం ప్రజాస్వామ్య వ్యవస్థ లేకుండా పోయింది. మూలిగే నక్కపై తాటి కాయ పడ్డ చందంగా భద్రాచలాన్ని మూడు పంచాయతీలు చేస్తామన్న వాదన కూడా తెరపైకి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో రాముని సన్నిధి భద్రగిరి దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. రెండవ బ్రిడ్జి నిర్మాణం ఏళ్ల తరబడి సాగుతూనే ఉంది. అడిగే నాధుడే లేకుండా పోయారు. భద్రాచలం జిల్లా కేంద్రం చేస్తామని ఆనాడు ఇచ్చిన హామీ కూడా నెరవేరకుండా పోయింది. పట్టణంలో కనీసం డంప్ యార్డ్ కూడా లేని పరిస్థితి ఏర్పడింది. కరకట్టలు పొడిగించకపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే గోదావరి వరదలతో పుణ్యక్షేత్రం విలవిలలాడుతోంది. సారపాక వరకు తీసుకొస్తామన్న రైలు కూడా అడ్రస్సు లేకుండా పోయింది. ఇలా అనేక సమస్యలతో భద్రాచలం భవిష్యత్తు అంధకారంగా మారింది. రామాలయానికి పాలకమండలిని కూడా ఏర్పాటు చేయలేదు. తద్వారా పుణ్యక్షేత్ర ప్రగతి కూడా కుంటుపడింది. సుందరభద్రాద్రి ప్రగతి నమూనా అటకెక్కింది. యాదాద్రికి ఇచ్చిన విలువ భద్రాద్రికి ఇవ్వకపోవడంతో భద్రాద్రి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో ఏమైనా మార్పు వస్తుందా అని అందరూ భావించినప్పటికి గత ప్రభుత్వం పట్టించుకోకపోగా ప్రస్తుత ప్రభుత్వం ఏమి చేస్తుందోనన్న ఎదురుచూపులతో స్థానికులు ఉన్నారు. అయితే ఇక్కడ మాత్రం ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉండడంతో ఈ సారి మళ్ళీ అవే బాధలు తప్పవా అన్న రీతిలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆఖరి క్షణం వరకు కాంగ్రెస్ అభ్యర్థి వీరయ్యనే గెలుస్తారని అందరూ భావించినప్పటికి అలా జరగకపోవడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఏదేమైనా ఓటరు నాడిని అంచనా వేయలేని పరిస్థితి భద్రాచలం నియోజకవర్గంలో ఏర్పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాచల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేయాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# అవిశ్వాసం నెగ్గింది..
# అందలం ఎక్కేది ఎట్లా..!

మొదటి పేజీ తరువాయి

ఆశావహులు మాత్రం శక్తివంచన లేకుండా చైర్మన్ పదవి కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత అంతకుముందు బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సహకార సంఘాలు, మున్సిపాలిటీలు, డిసిఎంఎస్, డిసిసిబిలోని చైర్మన్‌లపై అవిశ్వాసం పెట్టి, ఉన్న చైర్మన్‌లను పదవీచితులను చేస్తున్నారు. డిసిసిబి చైర్మన్‌గా ఉన్న కూరాకుల నాగభూషణంను తాను ఎన్నికైన పిఎసిఎస్ అధ్యక్ష పదవి నుంచి అవిశ్వాసం ద్వారా దించేశారు. డిసిసిబి డైరెక్టర్ల పరంగా బిఆర్ఎస్‌కు ఇప్పటికీ సంఖ్యాబలం ఎక్కువే ఉంది. అందుకే వ్యూహాత్మకంగా ఆయన వెంకటాయపాలెం నుంచి సొసైటీ చైర్మన్‌గా గెలిచినందుకు అక్కడ సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టి పదవి నుంచి దించేశారు.

ఇక్కడ బీఆర్ఎస్ వ్యూహం ఫలించింది కానీ కూరాకుల నాగభూషణరావు న్యాయస్థానాన్ని ఆశ్రయించి స్టే తెచ్చుకున్నారు. అది తాత్కాలిక ఉపశమనమే కావచ్చు, కానీ విశ్వాస పరీక్షలో తాను ఓడినప్పటికీ తిరిగి కోర్టు ద్వారా ఆయనే చైర్మన్‌గా కొనసాగుతున్నారు. దీనివల్ల కాంగ్రెస్ కొత్తగా మరో చైర్మన్‌ను పీఠంపై కూర్చోబెట్టాలనే లక్ష్యం వెంటనే నెరవేరలేదు. ఇది ఇలా ఉంటే, డిసిఎంఎస్ అధ్యక్షులుగా ఉన్న రాయల శేషగిరిరావును, రుణ ఎగవేతదారుడిగా నిరూపించడంతో ఆయనపై అనర్హత వేటు పడింది. ఆ వెంటనే డీసీఎంఎస్ వైస్ చైర్మన్‌గా ఉన్న కొత్వాల శ్రీనివాసరావును చైర్మన్‌ను చేసి, కుర్చీలో కూర్చోబెట్టారు.

ఆ వెంటనే తాను సొసైటీకి చెల్లించాల్సి న బకాయిలు చెల్లించి రాయల శేషగిరిరావు కోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. కుర్చీలో కూర్చున్న కొత్వాల శ్రీనివాసరావుతో శేషగిరిరావు కోర్టు యధాస్థితి కొనసాగించాలని ఆర్డర్ వేసినందున ఇప్పటికీ నేనే చైర్మన్ నువ్వు కుర్చీ ఖాళీ చేయి అని చెప్పినట్లు వార్తలు వచ్చాయి. అంటే కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సొసైటీల అధ్యక్షులను దించి వేసేందుకు, చేసిన ప్రయత్నాలు విజయవంతం అయినప్పటికీ, ఆ పార్టీ తిరిగి కొత్త వారిని అంటే కాంగ్రెస్ అధ్యక్షులను అందలం ఎక్కించే అవకాశం వెంటనే దక్కలేదని చెప్పవచ్చు.

## కోర్టు స్టేలతో పుణ్యకాలం గడిచి పోతుందా...!

ప్రస్తుతం ఆ రెండు వ్యవస్థల్లోనూ న్యాయస్థానం ఇచ్చిన స్టే కారణంగా కొత్త అధ్యక్షులను తక్షణమే ఎన్నుకునే అవకాశాలు లేకుండా పోయాయి. న్యాయస్థానాల్లో ఉన్న స్టే వ్యవహారం తొలగిపోయి కొత్తవారికి అవకాశం ఎప్పటికి వస్తుందో అని ఆశవహులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు..

## ఈ లోపులో ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే...

డిసిఎంఎస్ డిసిసిబిలకు మిగిలి ఉన్న పదవీకాలం ఒక్క సంవత్సరం మాత్రమే. కోర్టుల వ్యవహారం నుంచి బయటపడే లోపులో పార్లమెంటు ఎన్నికల కోడ్ అములలోకి వస్తే, కొత్త అధ్యక్షులు ఎన్నికల అనుమానాస్పదంగా మారుతుందేమోనని ఆశావహుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. పార్లమెంటు ఎన్నికల కోడ్ అమలులోకి వస్తే సుమారు రెండు నెలల పాటు అములలో ఉండే అవకాశం ఉందంటున్నారు. అది పూర్తయిన వెంటనే మళ్ళీ స్థానిక సంస్థలకు ఎన్నికల నోటిఫికేషన్ రావచ్చు, ఆ తర్వాత మున్సిపాలిటీలు కార్పొరేషన్ ఎన్నికలు, ఇలా వరుస ఎన్నికలతో పుణ్యకాలం కాస్త గడిచి పోతుందేమోనని ఆశావహులు నిరాశ చెందుతున్నారు.

అవకాశం వెంటనే రావచ్చు, ఆలస్యంగా ఆలస్యంగా రావచ్చు తరువాత సంగతి. ముందు చైర్మన్ గిరి చేపట్టటానికి కాంగ్రెస్ అధిష్టానం నుండి లైన్ క్లియర్ చేసుకునే పనిలో కొంతమంది బిజీగా ఉన్నారు. కోర్టు వ్యవహారం త్వరగా తేలిపోయి కొత్తచైర్మన్ చేసుకునే అవకాశం వెంటనే వస్తే డీసీసీబీ చైర్మన్ అభ్యర్థులుగా ప్రచారంలో ఉన్న పేర్లలో మొదటి వసరులో తుళ్ళూరు బ్రహ్మయ్య పేరు ఉంటుందని తెలుస్తోంది.

లేదా మళ్ళీ బీసీకే అవకాశం ఇవ్వాలని భావిస్తే మేకల మల్లిబాబు యాదవ్, ఎల్లగొండ స్వామి పేర్లు వినిపిస్తున్నాయి. బీసీకి కాకపోతే మంత్రి పొంగులేటి ఆశీస్సులతో ఐలూరి వెంకటేశ్వరరెడ్డికి అవకాశం లభిస్తుందని ప్రచారం కూడా జరుగుతుంది.

ఇదిలా ఉంటే అసలు సొసైటీ అధ్యక్షుడు, కాని వారు డీసీసీబీ పరిధిలో పదవి పొందేందుకు అర్హత లేని వారు పేర్లు కూడా ఇటీవల సోషల్ మీడియాలో ఇతర మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. మొత్తం మీద డీసీసీబీ కొత్త చైర్మన్‌కు అవకాశం ఎప్పటికి లభిస్తుందో.

డీసీఎంఎస్ అధ్యక్షుడిగా కొత్వాల శ్రీనివాసరావుకు అవకాశం లభించినప్పటికి, కోర్టు నుండి స్టేట్ తెచ్చిన శేషగిరిరావు ఇప్పటికి నేనే చైర్మన్ అంటున్నందున, అసలు చైర్మన్ ఎవరనే దానిపై స్పష్టత కూడా రావాల్సి ఉంది.

మొత్తం మీద గందరగోళంగా ఉన్న ఈ చైర్మన్‌ల వ్యవహారంపై స్పష్టత వచ్చి తమకు అవకాశం చిక్కాలని కోరుకుంటున్న ఆశావాహుల కోరిక ఎప్పటికి నెరవేరుతుందో వేచి చూడాలి....

## వృద్ధుడి హత్య కేసులో నిందితుల అరెస్టు

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*



వృద్ధుడ్ని హత్య చేసిన కేసులో నిందితులను స్థానిక పోలీస్‌లు బుధవారం అరెస్టు చేశారు. ఈ మేరకు స్థానిక స్టేషన్‌లో సిఐ కరుణాకర్ వివరాలు తెలియజేశారు. స్థానికంగా నివాసం ఉంటున్న కోనా వీరభద్రం(72)కు భార్య రాములమ్మలకు తరచూ గొడవలు జరుగుతుండేవి. వీరభద్రం త్రాగివచ్చి భార్య మీద అనుమానంతో కొట్టేవాడు. ఈ క్రమంలో 15రోజుల క్రితం రాములమ్మ ఆసుపాకలో ఉంటున్న కూతురు విజయలక్ష్మి ఇంటికి వెళ్ళింది. ఈ క్రమంలో ఐదురోజుల క్రితం వీరభద్రం ఆసుపాక వెళ్ళి భార్యతో గొడవపడ్డాడు. విజయలక్ష్మితో పాటు కుమారుడైన కోన నరేష్ ఆపిన ఆగలేదు. దీంతో వీరభద్రం పీడ వదిలించుకోవాలని కర్రలతో తలపై కొట్టారు. తీవ్రంగా గాయపడ్డ వీరభద్రం చనిపోతాడని భయం వేసి ఆసుపత్రికి తీసుకువెళ్తుండగ మార్గమధ్యలో అతను చనిపోయాడు. దీంతో మృతదేహాన్ని కొవ్వూరు తీసుకువెళ్ళి స్మశాన వాటికిలో కరెంట్ ద్వారా శవాన్ని దహనం చేద్దామని చూశారు. కాగా మృతుడి బంధువులు తెలుసుకొని మృతదేహాన్ని తీసుకొని వెనక్కి రావాలని లేకుంటే కేసు పెడతామని బెదిరించగా నరేష్, రాములమ్మ, విజయలక్ష్మిలు మృతదేహాన్ని అశ్వారావుపేటకు తీసుకువచ్చి మార్చురీలో ఉంచి పరారయ్యారు. అట్టి వారు బుధవారం తెల్లవారుఝామున అశ్వారావుపేట రాగా సమాచారం మేరకు వారిని పట్టుకున్నట్లు సిఐ తెలిపారు. వీరి వద్ద నుండి స్విఫ్ట్ డిజైర్ కారు, కొట్టి చంపడానికి ఉపయోగించిన రెండు కర్రలను స్వాధీనం చేసుకున్నారు.

## రామ్మూర్తికి ఘన సన్మానం



*కామేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*

కామేపల్లి పంచాయతీ పరిధిలోని గోపాలపురం కాలనీకి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ రామళ్ళ రామ్మూర్తిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఐసీడీఎస్ సీడీపీవో నారపరాజు దయామణి, సూపర్‌వైజర్ వి.లలితమ్మలు బుధవారం ఘనంగా శాలువా కప్పి సత్కరించారు.అంగన్వాడీ కేంద్రాన్ని అభివృద్ధి పరచటం, తల్లులు, గర్భిణీలు, పిల్లల సౌకర్యార్థం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారికి అవసరమైన కుర్చీలు, ఫ్యాన్లను వితరణగా అందించినందుకు రామ్మూర్తి వారి సతీమణి రాణిలను సత్కరించి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీ, ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, పంచాయితీ స్పెషలాఫీసర్ భూక్యా తారాదేవి, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, షేక్ ఫత్తే మహమ్మద్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల నాయకులు రాయల లక్ష్మయ్య, దొడ్డిగర్ల సుందరం, కొర్ర రాములు, అజ్మీరా రాజునాయక్, అజ్మీర హరినాయక్,అజ్మీర అర్జున్, తల్లులు, పిల్లలు, గర్భిణీలు, గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్లు పిడమర్తి ఉపేంద్రమ్మ, వై.జ్ఞానమ్మ, ఏ.నిర్మల, ఎస్.సత్యవతి, డి.వసంత తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడికి సన్మానం



*కొత్తగూడెం, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌ను సత్తుపల్లి ఐఎన్‌టీయూసీ నాయకులు తీగెల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో సన్మానించారు. సత్తుపల్లి జేవీఆర్‌వోసీ, జేవీఆర్‌సీహెచ్‌పీ, కిష్టారం ఓసీపీ నాయకులు, ఉద్యోగులు బుధవారం పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్‌టీయూసీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు రజాక్‌కు బాధ్యతలు అప్పగించడాన్ని హర్షం వ్యక్తం చేశారు. నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, ఖాజా మొయినుద్దీన్, రఫీ, నరేందర్, కిషన్‌రావు, లింగమూర్తి, రత్నకుమార్, ఆజాద్, రాంచందర్, అఫ్రోజ్, మహేష్, దాసరి శ్రీనివాస్, లింగమూర్తి, రాములు, సంజీవరావు, కలవల శ్రీనివాస్, సత్యనారాయణ, డేవిడ్ రాజు, జనగం శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## విశ్వకర్మయోజన పథకం వినియోగించుకోండి

*పినపాక, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త*



ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని విలేజ్ లెవల్ ఎంటర్ప్రెనర్ దేవి తెలిపారు. మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వివిధ కుల వృత్తుల వారికి ప్రధాన మంత్రి వివ్వకర్మ యోజన పథకంపై అవగాహన కల్పిస్తూ లబ్ధిదారుల వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం కేంద్ర ప్రభుత్వ పథకమని, వివిధ కుల వృత్తులు చేసుకునే వారు, వ్యాపారాల అభివృద్ధి కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. మొదట దరఖాస్తును పంచాయతీ కార్యదర్శి ఆమోదించవలసి ఉంటుందని, ఎమ్మెఎస్ఎంఈ వారు ఐదు రోజుల శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఎన్నికైన అభ్యర్థికి కేంద్ర ప్రభుత్వం నుంచి 15వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వ్యాపార అభివృద్ధి కోసం బ్యాంకుల నుంచి లక్షల రూపాయల రుణం పొందవచ్చని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపట్నం కార్యదర్శి చంద్రకుమార్, పాల్గొన్నారు.

## విద్యుత్ మీటర్ రీడింగ్ వివరాలు సిబ్బందికి ఇవ్వాలి

## అద్దె ఇంట్లో ఉండేవారు సైతం అర్హులే: ఏఈ కావ్య

*పినపాక, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త*



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గృహజ్యోతి పథకాన్ని అమలు చేయడానికి మీటర్ రీడింగ్ వివరాలు సిబ్బందికి ఇవ్వాలని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కావ్య తెలిపారు. మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఆమె మాట్లాడారు. గృహ విద్యుత్ వినియోగదారులకు నెలకు 200 యూనిట్లు ఉచితంగా ఇవ్వడానికి మీటరు రీడింగ్ తీయడానికి వచ్చిన స్పాట్ బిల్లర్‌కు వినియోగదారునికి సంబంధించిన రేషన్, ఆధార్ కార్డు నెంబర్లు, సెల్‌నెంబర్, ప్రజాపాలన దరఖాస్తు నెంబర్‌ను అందజేయాలని సూచించారు. సొంతిల్లు లేకుండా అద్దె ఇంట్లో ఉండే వారు సైతం అర్హులేనని అటువంటి వారి ఆధార్, రేషన్, మొబైల్ నంబర్లను ఇంటి సర్వీస్ నంబర్‌ను ఇంటి యాజమాని మొబైల్ నెంబర్‌కు లింక్ చేయడంలో సిబ్బందికి సహకరించాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*అశ్వాపురం,ఫిబ్రవరి07,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని జగ్గారం వద్ద బుధవారం మధ్యాహ్నం ఆటోను కారు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతిచెందగా ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రత్యక్షసాక్షులు కుటుంబసభ్యులు తెలిపిన వివరాలప్రకారం మనుబోతులగూడెం నుండి ఆటోలో ఏనిక గోపయ్య ఏనిక సారయ్య తలగూరి బాలయ్య జగ్గారం వెళ్తుండగా కారు వేగంగా ఢీ కొనడంతో సారయ్య మృతిచెందగా గోపయ్య బాలయ్యకు తీవ్రగాయాలయ్యాయి.గాయపడిన వారిని వెంటనే మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## పోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగారశిక్ష

*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:*

ఫోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి స్పెషల్ జడ్జి ఫోక్సో ఎం.శ్యాంశ్రీ బుధవారం తీర్పు చెప్పారు. ములకలపల్లి మండలం నరసాపురం గ్రామానికి చెందిన యువతీ 2022 అక్టోబర్ 12న మైనర్ కూతురు తన ఇంటి పక్కన ఖాళీ స్థలంలో ఆడుకుంటుండగా అదే గ్రామానికి చెందిన మేడబోయిన సత్యనారాయణ అలియాస్ సత్యంబాబు మైనర్ బాలికకు చాక్లెట్ ఇస్తానని మాయమాటలు చెప్పి ఇంటికి తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించేందుకు ప్రయత్నించాడు. ఈ విషయంపై బాలిక తల్లి ములకలపిలన పీఎస్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చరేశారు. కోర్టులో తొమ్మిది మంది సాక్షులను విచారించారు. సత్యంబాబుపై నేరం రుజువు కావడంతో ఐదు సంవత్సరాలు జైలుశిక్షతో పాటు రూ.10 వేలు జరిమానా విధించారు.

## జడ్జీలను కలిసిన కొత్తగూడెం డీఎస్పీ





*కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం కోర్టులలో నూతనంగా నియమితులైన జుడీషియల్ ఆఫీసర్లను కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. రెండవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సాయిశ్రీ, మూడవ అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట శివనాయక్‌లను ఆయన కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. ఆయన వెంట లక్ష్మీదేవిపల్లి ఎస్సై సంతోష్‌కుమార్ ఉన్నారు.

## కృష్ణవేణి కాలేజీలో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం



*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:*

సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సైబర్ క్రైం డీఎస్పీ కృష్ణయ్య అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని కృష్ణవేణి జూనియర్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజలు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని, ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగూల్‌పే, ఫోన్‌పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని, వచ్చే మెసేజ్‌లను స్పందించకూడదని అన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్ కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి ఎస్సై సంతోష్, సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## దేశంలో విప్లవకారులంతా ఏకమవ్వాలి : మాజీ ఎంఎల్‌ఏ గుమ్మడి

*గుండాల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :*

నేడు భారతదేశంలో ఫాసిస్టు ప్రమాదం పెరుగుతుందని ఈ తరుణంలో విప్లవకారులంతా ఏకమవ్వాలని మాజీ ఎంఎల్ఏ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు గుమ్మడి నర్సయ్య అన్నారు. బుధవారం విలేకర్ల సమావేశంలో గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ గత 6 నెలలుగా దేశంలోని మూడు విప్లవ పార్టీలు ఐక్యత కొరకు చర్చలు కొనసాగిస్తున్నాయని సిపిఐ ఎంఎల్ ప్రజాపందా, సిపిఐ ఎంఎల్ ఆర్ఐ, పిసిసి సిపిఐ ఎంఎల్ పార్టీలు ఐకయ్మద్వాలని నిర్ణయం జరిగిందని ఐక్యత మహాసభలను మార్చి 3, 4, 5 తేదీలలో ఖమ్మంలో జరుపనున్నామన్నారు. పార్టీ కార్యకర్తలు 2 నెలలపాటు ప్రచారం, నిర్మాణం, ఫండ్ సేకరణలో కృషిని కొనసాగించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దేశంలో ధనవంతులు ధనవంతులుగానే ఉంటున్నారని పెదవారు కడు పేదరికానికి నెట్టవేయబడుతున్నారని దీనికి కిరణం పాలక ప్రభుత్వాలేనన్నారు. వ్యవసాయంలో మార్పులు వస్తున్నాయని మారిన పరిస్థితులను అర్ధం చేసుకొని విప్లవోద్యమ నిర్మానానికి ప్రజలంతా పూకోవాల్సిన అవసరం ఉందని విప్లవకారులు కాలం చెల్లిన పాత విధానాలను అనుసరించడంవల్ల ప్రజలకు దూరవ ఔతున్నారని మూడు విప్లవ పార్టీలు మారిన పరిస్థితులకు అనుగుణంగా విప్లవోద్యమ నిర్మానానికి పూనుకుంటున్నాయని అందుకోసమే మార్చిలో తలపెట్టిన దేశనిర్దిష్ట పరిస్తితులను చర్చిం చుకొని ఐక్యమై దేశంలో బలమైన ఉద్యమానికి పునాదులు వేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు నాయిని రాజు, జిల్లా, డివిజన్ నాయకులు, ఈసం శంకర్, యాకుబ్‌షావలి, ఆర్‌యస్‌పి బోసు, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, బొర్ర వెంకన్న, కొమరం శాంతయ్య, రాంమూర్తి, కిరణ్, పృద్వీ, రాజు, జగన్ పాపారావు, ఈసం కృష్ణ, అజాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల పేరుతో మోసం చేసిన డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి



*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

ఉద్యోగాల పేరుతో ముగ్గురు అమాయక గిరిజన యువతులను మోసం చేసిన డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్‌నాయక్ డిమాండ్ చేశారు. భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి, భద్రాచలం అడిషనల్ డిఎం అండ్ హెచ్‌వోగా కొనసాగుతూ ఆనాడు ఈ రకమైన చర్యలకు ఉపక్రమించారని ఆరోపించారు. ఆ సమయంలో ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా ఒక్కొక్కరి వద్ద ముడుపులు తీసుకుని స్టాఫ్ నర్సులుగా నియామకాలు ఇచ్చారని వెల్లడించారు. దీనిపై విచారణ జరిపించి ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ విద్యార్థి అనుబంధ సంఘం అధ్యక్షుడు ఇర్పా ప్రకాష్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు కుమార్, నందునాయక్, బానోత్ రామారావు, 1/4 డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేశగాని శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## హై స్కూల్ విద్యార్థినిలకు సైకిళ్ళు పంపిణీ



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి, ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థినిలకు నార్త్ అమెరికన్ తెలుగు అసోసియేషన్ సభ్యుడు క్రాంతి కిరణ్ సౌజన్యంతో ఉచితంగా సైకిళ్ళను బుధవారం పంపిణీ చేశారు. వాసిరెడ్డి రాఘవరావు ఆధ్వర్యంలో ఈ సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం జరిగింది. సుదూర ప్రాంతాల నుండి పాఠశాలకు వచ్చే పేద విద్యార్థినిలు ఆరుగురిని గుర్తించి ఉచితంగా సైకిళ్ళను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి రాఘవరావు మాట్లాడుతూ .. త్వరలో పాఠశాల విద్యార్థుల త్రాగునీరు సౌకర్యం కోసం శుద్ధి జలం(ఆర్వో) ప్లాంట్‌ను నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోళ్ళ వెంకటేశ్వర్లు, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో శానిటేషన్ వారోత్సవాలు



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని 7వ తారీఖు నుండి 15వ తారీఖు వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు స్పెషల్ శానిటేషన్ డే వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో జీ.ముత్యాలరావు తెలిపారు. గౌరవరం గ్రామపంచాయతీలో బుధవారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ .. వారం రోజుల పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రాబోయే వేసవికాలంలో త్రాగునీటి సమస్యలు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, పలువురు మండల అధికారులు, స్పెషల్ ఆఫీసర్‌లు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి



*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర యూనిటెడ్ టీచర్స్ ఫెడరేషన్ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సెప్టెంబర్ 26,2022 నుండి సెప్టెంబర్ 30, 2022 వరకు జరిగిన సీడబ్ల్యూఎస్ఎన్ ట్రైనింగ్ పొందిన వారికి 5 రోజుల సీసీఎల్స్ మంజూరు చేయాలని, ఇంటర్మీడియట్ ఎగ్జామినేషనల్ విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు 10వ తారీఖు డ్యూటీలు వేయకుండా మినహాయించాలని, అదే సందర్భంగా పాఠశాలలోని 50 శాతం ఉపాధ్యాయులు ఉండేలా ర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఎస్‌సీ 2022 పబ్లిక్ పరీక్ష విధులలో పాల్గొన్న ఉపాధ్యాయులకు, బోధనేతర సిబ్బందికి, సంపాదిత సెలవులు మంజూరు చేయాలని డీఎస్ఈ ఉత్తర్వులను రిఫరెన్స్‌లో చూపిస్తూ ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేయాలని, తదితర వినతులు ఆ వినతిపత్రంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జే.శ్రీను, సహాధ్యక్షుడు ఎస్.ఆశలత, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్, నాయకులు రాజశ్రీనివాస్‌లు ఉన్నారు.

## దొంగ అరెస్టు



*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

పాల్వంచకు చెందిన బానోత్ ప్రశాంత్ అనే దొంగను బుధవారం భద్రాచలం పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పాల్వంచలోని గట్టాయిగూడెంలో డిశంబర్ నెలలో ఒక తాళం వేసిన ఇంటి తాళం పగలకొట్టి సుమారు ఒక తులం బంగారు వస్తువులు దొంగతనం చేసిన తరువాత తిరిగి మరలా భద్రాచలంలోని వెంకటేశ్వర కాలనీలో రాత్రిపూట మరొక ఇంటిలో అరకిలో వెండి వస్తువులు దొంగతనం చేయగా సీసీ కెమెరాల సహాయంతో భద్రాచలం పోలీసులు గుర్తించి బానోత్ ప్రశాంత్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా చేసిన నేరాలు ఒప్పుకున్నారు. అదేవిధంగా దొంగలించిన వస్తువులను కూడా పోలీసులు వారు రాబట్టడం జరిగింది. ఆర్టీసీ బస్టాండ్‌లో నేరస్తుడు అయిన బానోత్ ప్రశాంత్‌ను బంగారు, వెండి వస్తువులతో సహా పట్టుకుని విచారణ అనంతరం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. దొంగను చాకచక్యంగా పట్టుకోవడంతో ప్రతిభ కనపరిచిన భద్రాచలం పోలీసులను ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ అభినందించారు.

## 16న జరిగే భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి



*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్, సమ్మెను జయప్రదం చేయాలంటూ బూర్గపంహాడ్ మండలం మార్కెట్ రోడ్డులో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంద నాయకులు సమ్మె పోస్టులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రజా వ్యతిరేక ప్రభుత్వమైన మోడీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు, జక్కుల రాంబాబు, ఇర్ప సతీష్, హమాలీ నాయకులు మంద నాగరాజు, కేసుపాక రమేష్, అలవల కోటేశ్వరరావు, మంద సంపత్, బల్లా పుల్లయ్య, నందిపాటి రాములు, తదితరులు పాల్గొన్నారు.




## 16వ తేదీన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి: సీఐటియు

*చర్ల ప్రభాతవార్త:*

కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చర్ల మండలంలో ప్రచారం నిర్వహించారు. సమ్మె నోటీసును ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎం.విజయశీల మాట్లాడుతూ.. ఐసిడిఎస్ ప్రైవేటీకరణ వల్ల పేదలకు పోషకాహారం దూరమవుతుందని పేర్కొన్నారు. ఐసిడిఎస్ ప్రైవేటీకరణ నిలిపివేయాలని బడ్జెట్ పెంచాలని నాణ్యమైన పోషకాహారాన్ని ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రచార కార్యక్రమం, సమ్మె నోటీసు అందించే కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు చిలకమ్మా, పద్మ, త్రివేణి, సరిత పాల్గొన్నారు.

## మెడికల్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

*చర్ల ప్రభాతవార్త:*



ఆశా వర్కర్లను, రెండవ ఏఎన్ఎంలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే డేటా ఎంట్రీ ఆపరేటర్లను మెడికల్ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పథకానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్త సమ్మె జరుగుతుందని, ఈ సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి విజ్ఞప్తి చేశారు. చర్ల మండలంలో సమ్మె జయప్రదం కోసం వివిధ రంగాల కార్మికుల సమావేశాలు నిర్వహిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించి, సమ్మె నోటీసులు అందించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు సమావేశంలో మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు రావలసిన రెండు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, పర్మినెంట్ చేస్తామని, ఆశ వర్కర్లకు 18వేలు వేతనం ఇస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ చెప్పిన విషయాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఎం.విజయశీల, శ్యామల, వెంకటేశ్వర్లు, ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు సున్నం రాంబాయి, కనక పాయం, చంద్రకళ, హైమా, సుశీల, పాండురాజు, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రమాభాయి 126వ జయంతి ఉత్సవాలు



*భద్రాచలంటౌన్, ప్రభాతవర్తా :*

భద్రాచలం మండలం కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో మాత రమాభాయ్ అంబేద్కర్ 126వ జయంతి సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కే.వీ.రమణ చేసిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో రాబోవు తరాలకు మాత రమాభాయి అంబేద్కరి త్యాగాలను వివరించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు ఇల్లందుల శేషు, పొడుతూరి రవీంద్రప్రసాద్ (పీఆర్పీ), కంచర్ల సింహాద్రి, ఈటె రాజేశ్వరరావు, నారాపోగు శ్రీనివాసరావు, పీ.వెంకటేశ్వర్లు, కనుకు సాగర్, ధర్మయ్య, బానోత్ శ్రీనివాస్, గడ్డం సుధాకర్, మదార్, తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి వచ్చినా ఆస్పత్రుల్లో వైద్యం అందించాలి

# ప్రజల్లో నమ్మకం వచ్చేలా వైద్యాధికారులు కృషి చేయాలి





ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త

అర్ధరాత్రి వచ్చినా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందుతుందనే నమ్మకం ప్రజల్లో రావాలని ఆ దిశగా ప్రభుత్వ వైద్యాధికారులు కృషి చేయాలని, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో బుధవారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. రూ.20 లక్షల వ్యయంతో తీర్థాల గ్రామంలో నిర్మించిన పల్లె



దవాఖాన, రూ.20 లక్షల వ్యయంతో ఆరెకోడు తండా గ్రామంలో నిర్మించిన గ్రామ పంచాయతీ నూతన భవనం, రూ. 20 లక్షల వ్యయంతో గుదిమళ్ల గ్రామ పంచాయతీలో నిర్మించిన పల్లె దవాఖాన నూతన భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైద్యాధికారులు, సిబ్బంది స్థానికంగా ఉండాలని, కావల్సిన వసతులు కల్పిస్తామని ఆయన తెలిపారు. ప్రజలను కాపాడుకునే బాధ్యత ఉందని అన్నారు. అభయ హస్తం కింద 6 గ్యారంటీలు వంద రోజుల్లో ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన అన్నారు. ఆరోగ్య శ్రీ కింద వైద్యఖర్చు రూ.10 లక్షలకు పరిమితి పెంపు అమలు చేశామన్నారు. త్వరలో మరో రెండు కార్యక్రమాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి పెద్ద వెంకటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాల విద్యార్థినులు స్వాగత నృత్య గేయంతో మంత్రికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పాఠశాల కాంపౌండ్‌ను త్వరలో నిర్మిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాల అంటే పిల్లల తల్లిదండ్రులకు పూర్తి విశ్వాసం కలిగేలా ఉపాధ్యాయులకు బోధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వి.పి.గౌతమ్, ఇన్‌ఛార్జి జిల్లా వైద్య అధికారి డా.రాములు నాయక్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె.శ్రీరామ్, జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ, ఖమ్మం ఆర్డీఓ జి.గణేష్, ఖమ్మం రూరల్ ఎసిపి బస్వారెడ్డి, పిఆర్ ఇఇ పాండురంగ విఠల్, మిషన్ భగీరథ ఈఈలు పుష్పలత, వాణిశ్రీ, ఖమ్మం రూరల్ ఎంపిపి బెల్లం ఉమ, తహసీల్దార్ రామకృష్ణ, మండల విద్యాధికారి శ్యాంసన్, ఎంపిడిఓ రవీందర్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్, ఆధార్ కార్డుల అనుసంధాన ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా నోడల్ అధికారి

కామేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6గ్యారంటీలలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని తెల్లరేషన్ కార్డు కలిగి గృహ అవసరాల కొరకు 200ల యూనిట్ల లోపు వాడుకునే వినియోగదారులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయుట కొరకు చేపట్టిన ప్రతి ఇంటికి బిల్లు తీసే సిబ్బందికి ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, మొబైల్ నెంబర్ ఆన్‌లైన్ చేసే విధానంను విద్యుత్ సంస్థ జిల్లా నోడల్ అధికారి నాగప్రసాద్ (జీఎం ప్రాజెక్టు), డీపీఈ, డీఈపి వెంకటేశ్వర్లు, కొత్తలింగాల ఏడిఈ వైవి ఆనంద్ బుధవారం కామేపల్లి మండల పరిధిలోని గోవింద్రాల, కొత్తలింగాలలో నిర్వహిస్తున్న బిల్లింగ్ (మీటర్ రీడింగ్) విధానంను తనిఖీ చేశారు.ప్రతి మీటర్ రీడింగ్ కార్మికుడు వినియోగదారుని వద్ద ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, మొబైల్ నెంబర్ తీసుకొని తప్పకుండా బిల్లింగ్ విధానంలో ఆన్‌లైన్ చేయవల్సిందిగా ఆదేశించారు.ప్రతి వినియోగదారుడు తప్పకుండా సిబ్బందికి ఆన్‌లైన్ విధానానికి సహకరించి ఉచిత విద్యుత్ అందేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్దానిక ఏఈ ఎన్.శ్రీనివాసులు, ఓ అండ్ ఎం సిబ్బంది, స్దానిక వినియోగదారులు పాల్గొన్నారు.

## కొప్పురావూరి స్టీల్ ప్రారంభం

వైరా, ఫిబ్రవరి07,ప్రభాతవార్త:

వైరాలోని శాంతినగర్‌లో శబరినాధ్ బార్ అండ్ రెస్టారెంట్ ఎదురుగా ఉన్న కొప్పురావూరి స్టీల్‌ను డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని ప్రారంభిస్తారని కొప్పురావూరి స్టీల్ అధినేత కొప్పురావూరి శబరినాధ్ తెలిపారు. స్టీల్ స్టాక్ పాయింట్‌ను వైరా నియోజకవరనగ మాలోతు రాందాస్‌నాయక్ ప్రారంభిస్తారని తెలిపారు. గత 20 సంవత్సరాల అనుభవంతో కొప్పురావూరి స్టీల్‌ను ప్రారంభిస్తున్నామని, ముఖ్య అతిధులుగా డిసిసి అధ్యక్షులు పువ్వాడ దుర్గాప్రసాద్, మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి వర్తక సంఘ అధ్యక్షులు హరిహరసుత అయ్యప్పక్షేత్రం చైర్మన్ కొప్పురావూరి వెంకటేశ్వరరావు, టిఎంటి నేషనల్ హెడ్ సుభాష్‌చౌదరి సేల్స్ మార్కెటింగ్ టిఎంటి సిహెచ్.వీరేష్‌కుమార్, అల్ట్రాటెక్ సిమెంటు సీనియర్ వైస్ ప్రెసిడెంంట్ అవిజిత్ చక్రవర్తి, అల్ట్రాటెక్ సిమెంటు సెల్ఫ్ హెడ్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొంటారని శబరినాధ్ తెలిపారు.

## కల్లంలో ఆరబోసిన మిర్చి చోరీ



వైరారూరల్, ఫిబ్రవరి07,ప్రభాతవార్త:

వైరా మండలంలోని విప్పలమడక గ్రామంలో అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు 7 క్వింటాళ్ళ మిర్చిని చోరీ చేశారు. విప్పలమడక గ్రామానికి చెందిన రైతు చెరుకూరి కృష్ణారావు తనకున్న నాలుగు ఎకరాల మెట్ట పొలంలో మిర్చి పంటను సాగు చేస్తున్నాడు. గత కొద్దిరోజులుగా మిర్చి కాయలను కూలీలతో రైతు కృష్ణారావు కోపిస్తున్నారు. అయితే అర్ధరాత్రి సమయంలో పొలంలో ఏర్పాటు చేసుకున్న కల్లంలో మిర్చిని కుప్పగా పోసి పట్టా కప్పారు. ఆ కుప్పలోని సుమారు 7 క్వింటాలు మిర్చిన గుర్తుతెలియని దుండగులు అర్ధరాత్రి అపహరించారు. ఉదయం పొలానికి వెళ్లిన రైతు మిర్చి చోరీ జరిగిన విషయాన్ని గుర్తించారు. వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సుమారు రూ.1.50లక్షలు విలువైన మిర్చి చోరీకి గురైందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## నిత్యావసర సరుకులు పంపిణీ



వైరా, ఫిబ్రవరి07,ప్రభాతవార్త:

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న నిరుపేదలకు నిత్యవసర సరుకులను లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో అందించారు. మిట్టపల్లి నాగేశ్వరరావు, అరుణ మనువడు విజయ్, సౌమ్య కుమారుడు ఉదయ్‌కుశల్ పుట్టినరోజు పురస్కరించుకొని నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, మిట్టపల్లి సత్యంబాబు, చింతోజు నాగేశ్వరరావు, రాయపూడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్ఫార్మర్ నెపంతో ఇద్దరిని హతమార్చన మావోయిస్టులు

చర్ల ప్రభాతవార్త:

ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా తిమ్మాపురం గ్రామానికి చెందిన ఇద్దరు గిరిజనులను మావోయిస్టులు హతమర్చారు. దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. మావోయిస్టులకు చెందిన సమాచారం పోలీసులకు చేరవేస్తున్నారనే కారణంతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలుస్తుంది. కాగా ఈ ఘటనతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురౌతున్నారు.




## ఆళ్లపాడులో గ్రామసభ



బోనకల్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో బుధవారం తహసీల్దార్ పున్నం చందర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, వృథాగా వాడిని నీరు రోడ్డు మీదకు ఎవరూ వదల కూడదని సూచించారు. గ్రామంలో ఉన్న డ్రైనేజీ అస్తవ్యస్థం గురించి ప్రధాన సమస్యగా గుర్తించామని వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని, గ్రామంలో డ్రైనేజీ పూడికతీత పనులు చేపడతామని, గ్రామస్తులంతా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామసభ ద్వారా గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పరశురాం, ఆళ్లపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుంగ రాములు, బోనకల్ మండల బిసి సెల్ మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు కందుల పాపారావు, తోటకూర వెంకటేశ్వరరావు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు కళావతి, కుమారి, ఉపాధి హామీ ఫీల్డు అసిస్టెంట్ షేక్ సైదాబీ, ఎస్‌కె.సలీం, రామ్‌శెట్టి, ఏసు, మంద గోవిందు, నరసింగుల నరేష్, మరీదు గోపిరాజు, మందా సైదులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## నూతన బాధ్యతలు స్వీకరణ



ఎర్రుపాలెం,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

ఎర్రుపాలెం గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులుగా నూతన బాధ్యతలు స్వీకరించిన మండల డెవలప్ మెంట్ అధికారి శ్రీనివాసరావు, గ్రామ పంచాయితీ కార్యదర్శి నాగేశ్వరరావుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలందరూ పాల్గొన్నారు.

## 16న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి...

ఎర్రుపాలెం,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

ఈ నెల 16వ తేదీన సరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు బుధవారం పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం రామిశెట్టి పుల్లయ్య భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.... గత టీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ప్రజలకు రేషన్ కార్డులను అందించలేదని విమర్శించారు. నూతన ప్రభుత్వం రేషన్ కార్డు ప్రాతిపదికన 200ల యూనిట్లలోపు ఉచిత విద్యుత్ పేదలకు అమలు చేయాలని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని మార్చుకోవాలని అన్నారు. తొలుత లబ్దిదారులందరికి రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం పథకానికి రూపకల్పన చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఎం పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, సగుర్తి సంజీవరావు, గొల్లపూడి కోటేశ్వరరావు, గామాసు జోగయ్య, రామిశెట్టి సురేష్, నాగులవంచ వెంకట్రామయ్య, షేక్ లాల, కోటి సుబ్బారెడ్డి, దూదిగల బసవయ్య తదితరులు పాల్గొన్నారు.




## పంచాయతీల్లో గ్రామసభలు

**- రుద్రంపూర్, గౌతంపూర్, శ్రీఇంక్లైన్ పంచాయతీల్లో నిర్వహణ**





*చుంచుపల్లి, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:*

పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణపై మండలంలోని రుద్రంపూర్, గౌతంపూర్, శ్రీ ఇంక్లైన్ పంచాయతీల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. పంచాయతీరాజ్ మంత్రి వర్యులు సీతక్క, ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్ సుల్తానియా, కలెక్టర్‌ల ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పంచాయతీల్లో ఈ గ్రామసభలు జరుగుతున్నాయి. చుంచుపల్లి మండలంలోని 18 పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచయాతీల ప్రత్యేక అధికారుల నేతృత్వంలో గా్రమసభలు నిర్వహించి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీవో గుంటి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ... సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి వచ్చిందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ తొమ్మిది రోజులు జరగబోవు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం, స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లోని రోజువారి పనులు షెడ్యూల్ ప్రకారం ఏ రోజు ఏ కార్యక్రమాలు జరుగుతున్న విషయాన్ని తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బదావత్ శాంతి, వైస్ ఎంపీపీ, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సంబురాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



*కొత్తగూడెం, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:*

ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన మరో గ్యారెంటీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సందర్భంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయాన్ని సాగతిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. కొత్తగూడెం సూపర్‌బజార్ సెంటర్‌లో జాతిపిత గాంధీజి, దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా ఆరు గ్యారెంటీల్లో రెండు పతకాలకు ఆమోద ముద్రవేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో రెండు పథకాలను ఆమోదించిన రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద ప్రతీ ఇంటికి 200యూనిట్ల కరెంట్‌ను అందించేందుకు ఆమోదించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తూము చౌదరి, ఆళ్ల మురళి, డాక్టర్ శంకర్ నాయక్, నాగ సీతారాములు, దేవి ప్రసన్న, సుందర్‌లాల్ కోరి, భూదాస్ కనకరాజు, గౌస్, ఆయుబ్‌ఖాన్, భూపతి అశోక్, రవి, పల్లపు సాగర్, పల్లపు విజయ్, అల్లూరి సంపత్, వాసిరెడ్డి వెంకన్న పాల్గొన్నారు.



## జెన్కో రాష్ట్రస్థాయి క్రీడల్లో 5,6 దశల క్రీడాకారుల ప్రతిభ



*పాల్వంచ, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:*

కేటీపీఎస్ 5,6 దశల బాస్కెట్ బాల్, హాకీ క్రీడాకారులకు సీఈ ఎం. ప్రభాకర్‌రావు ఘన సన్మానం చేశారు. ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు కేటీపీఎస్ 5,6 దశల స్పోర్ట్స్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జెన్కో రాష్ట్రస్థాయి పోటీల్లో బాస్కెట్‌బాల్, హాకీ టోర్నమెంట్లఓ పాల్గొని ప్రతిభ కనపర్చిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా సీఈ మాట్లాడుతూ... క్రీడలు శారీరకంగా, మానసికంగా ఎంతో మేలు చేస్తాయని అన్నారు. టీఎస్ జెన్కో స్థాయి క్రీడలలో మన కేటీపీఎస్ 5,6 దశలకు మంచిపేరు తీసుకొచ్చిన ఉద్యోగులను పేరుపేరున అభినందించారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ 5,6 దశల స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్, చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావుతో పాటు కేటీపీఎస్ 5,6 దశల స్పోర్ట్స్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ ఎస్ఈ మోక్షవీర్, స్పోర్ట్స్ కౌన్సిల్ వీరస్వామి, వైటీఎంకే రాజు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ అరుణకు డాక్టరేట్

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:*



పాత కొత్తగూడెంలో ఉన్న గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగ అధిపతిగా అధ్యాపకులుగా అరుణ విధులు నిర్వహించారు. కాకతీయ యూనివర్సిటీ డీన్ ఆఫ్ సోషల్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ మనోహర్ మల్లారెడినడ సారధ్యంలో హైదరాబాద్ సంస్థానంలో మహిళా విద్యాభివృద్ధి 1853-1940 అనే అంశంపై పరిశోధన సమర్పించి డాక్టరేట్ డిగ్రీని పొందారు. నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం మండలాపురం గ్రామానికి చెందిన అరుణ చరిత్ర విభాగంలో డాక్టరేట్ అందుకోవడంతో పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేశ్వరి, అరుణని ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం కూడా వీరికి అభినందనలు తెలిపారు.

## పంచాయతీల్లో పారిశుధ్యంపై గ్రామసభలు




*చంద్రుగొండ, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:*

మండలంలోని అన్ని పంచాయతీల్లో పారిశుధ్య ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంపై బుధవారం గ్రామసభలు ఏర్పాటు చేశారు. ఈ నెల 7వ తేదీ నుంచి 15వ తేదీ వరకు పారిశుధ్యంపై చేపట్టనున్న పనులపై చర్చించారు. రోజువారీగా చేపట్టే ఈ ప్రత్యేక కార్యక్రమంలో గ్రామస్తులను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించారు. గ్రమాసభలతో పాటు ర్యాలీలు నిర్వహించారు. స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, తహసీల్దార్ సాదియా సుల్తానా, ఎంపీడీవో రేవతి, వివిధ శాఖల అధికారులు, పంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుంది

*చంద్రుగొండ, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:*

కార్మికులు, కర్షకుల హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకుడు ఎస్కే ఉమర్ విమర్శించారు. మండల కేంద్రంలోని చంద్రుగొండలో సీపీఎం పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఉమర్ మాట్లాడుతూ... ఈ నెల 16న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్పోరేట్ సంస్థలకు, బడా వ్యాపార వర్గాలకు పెద్దపీట వేస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక వర్గాల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలు ఈ సమ్మెకు సహకరించాలని కోరారు. పెద్దిని వేణు, విప్పర్ల వెంకటేశ్వర్లు, బొర్ర కేశవులు, వరికూటి వెంకట్రావ్, జడ శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: కేవీ రంగాకిరణ్





*కొత్తగూడెం, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:*

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ దిశా నిర్దేశం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన నూతన జిల్లా పదాదికారుల మొదటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా నరేంద్రమోడీ అనుకూల పవనాలు వీస్తున్నాయని, దేశవ్యాప్తంగా బీజేపీ ఈసారి 400 పార్లమెంట్ స్థానాలు మార్కును దాటబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలను ఈసారి బీజేపీ గెలవబోతుందని అన్నారు. పార్టీ శ్రేణులు అందరూ గావ్ ఛలో అభియాన్ కార్యక్రమంలో పాల్గొని పార్టీ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జంపన సీతారామరాజు, ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, చింతలచెరువు శ్రీనివాసరావు, తాటిపాముల ఐలయ్య, మడివి రవి, గుగులోత్ రామచందర్ నాయక్, బిజ్జం శ్రీనివాస్‌రెడ్డి, పసుమర్తి సతీష్, ముత్యాల వెంకటేశ్వర్లు, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, దోమల మహేషన, కుంజా ధర్మా, కొలికపోగు ముసలయ్య, బోడా సురేందర్ నాయక్, చిర్రా సరస్వతి, సలీం, బలగాని గోపీకృష్ణ, బిక్షపతి, నరేంద్రబాబు, బాలరాజులు పాల్గొన్నారు.

## అన్ని పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలి: కలెక్టర్

*కొత్తగూడెం, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:*



గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. పల్లెలు అభివృద్ధికి ప్రభుత్వం ఈ నెల 7 నుంచి 15వ తేదీ వరుక ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా ఫిబ్రవరి 8వ తేదీన యువత, మహిళలు, పంచాయతీ ప్రజలు, ప్రముఖులు, అధికారులతో శ్రమదానం నిర్వహించాలని అన్నారు. రహదారులపై ఉన్న గుంతలను పూడ్చివేయాలని, రహదారులపై చెత్తకుప్పలు, మట్టి దిబ్బలను తొలగించి పరిశుభ్రం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## బర్లిపిట్ ఫిల్టర్‌బెడ్‌ను సందర్శించిన ఏఐటీయూసీ నాయకత్వం



*కొత్తగూడెం, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:*

కార్పోరేట్‌లోని ఫిల్టర్‌బెడ్‌లో మంచినీటి సరఫరా పరిస్థితులను ఏఐటీయూసీ ప్రతినిధులు పరిశీలించడానికి సివిల్ విభాగం అధికారి అయిన సివిల్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవితో కలిసి పరిశీలించారు. మంచినీటి ఛాంబర్‌ను, క్లోరినైజేషన్ ప్లాంట్‌ను పరిశీలించి కార్మిక వాడల్లో పరిశుభ్రమైన మంచినీటిని సరఫరా చేయాల్సిందిగా కోరారు. అందుకు స్పందించిన సివిల్ అధికారి ఛాంబర్ల పర్యవేక్షణ గురించి, అందులో నీటిలో పేరుకుపోతున్న నాచు, అదే విధంగా ఆయిల్ పేరుకు పోతుందని దానిని ప్రతీరోజు శుభ్రం చేయడానికి మనుషుల్ని కేటాయిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగా వెంకట్, వీరస్వామి, రమణమూర్తి, రాములు, గట్టయ్య, నీతిన్, క్రిష్టఫర్, బడుగు రమేష్‌లు పాల్గొన్నారు.

## సమ్మెతో కార్మికులు సత్తా చాటాలి



కొత్తగూడెం, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:

ఈ నెల 16వ తేదీన జరిగే కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల జేఏసీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా రమేష్ పిలుపునిచ్చారు. 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతం కోసం సీఐటీయూ నాయకులు, కార్మికులు కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. భూక్యా రమేష్ మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల చట్టాలను నాలుగు కోడ్‌ల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని విమర్శించారు. కార్మిక చట్టాల రద్దు వల్ల కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంక్ కార్మికులు పాషా, మురళి, శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెద్దమ్మగుడిలో రుద్రహోమం

పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:



ప్రతీ మాసంలో మాస శివరాత్రి రోజున జరిగే రుద్రహోమం కార్యక్రమాన్ని గురువారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రజినికుమారి తెలిపారు. ఈ హోమంలో పాల్గొనే భక్తులు ముందుంగా గాని, అదే రోజు కానీ రూ.1516 చెల్లించి గోత్రనామాలు నమోదు చేసుకొని హోమంలో పాల్గొనాలని, పాల్గొన్న దంపతులను శేషవస్త్ర ప్రసాదాన్ని అందజేయడం జరుగుతుందని, ప్రత్యేక్షంగా పాల్గొనలేని భక్తుల పేర సంకల్పం చేసి హోమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పూర్తి వివరాలకు 9866923261, 6303408458 నంబర్లను సంప్రదించాలని అన్నారు.

### IIన రాష్ట్రస్థాయి పద్మశాలీ వధూవరుల పరిచయ వేదిక

పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:

పద్మశాలి కుల బంధువుల తమ పిల్లల వివాహ సంబంధాల కోసం చాలా ఇబ్బంది పడుతున్న పద్మశాలీ ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో పద్మశాలీ వధూవరుల పరిచయ వేదికను 2015 సంవత్సరంలో ప్రారంభించారు. ప్రారంభించి నేటికి సుమారు 500 జంటలకు పైగా పెండ్లి సంబంధాలు కూదుర్చడం జరిగింది. ఎలాంటి వ్యయ ప్రయాసలు లేకుండా వివాహాలు కుదుర్చడం వల్ల పలువురు వారి సంతోషాన్ని వ్యకనత పరుస్తూ కేవలం సేవాభావ దృక్పదంతో మేం చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ఆదరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంవత్సరం 8వ వార్షిక రాష్ట్రస్థాయి పద్మశాలీ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమాన్ని వరంగల్‌లో 11వ తేదీన ఆదివారం మద్యాహ్నం 1.30 గంటలకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మరింత సమాచారం కోసం 9704360703 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## ఎంఏ రజాక్‌కు సన్మానం



కొత్తగూడెం, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:

కొత్తగూడెం సివిల్ డిపార్ట్‌మెంట్ రుద్రంపూర్‌లో ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌ను సన్మానించారు. ఐఎన్‌టీయూసీ అదినాయకత్వం ఆలిండియా ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి , జనక్ ప్రసాద్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీసునసలతో తనకు ఈ అరుదైన గౌరవం దక్కిందని అన్నారు. ఐఎన్‌టీయూసీ యూనియన్, కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో కార్మికులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉంటూ కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుబ్బల భాస్కర్, వెంకటేశ్వర్లు, కరుణాకర్, మంగ రమేష్, శ్రీపాల్, ఎస్. మోహన్‌రావు, కమల్, జల్లి కిరణ్, విజయ్, నాగేందర్, పరంజ్యోతి, రంగినేని, కొమరయ్య, దశరాజు, లెనిన్ బాబు, అమర్‌లాల్, మల్లికార్జున్, రాజేందర్, శివరాం పాల్గొన్నారు.

## అన్ని పంచాయతీల్లో గ్రామసభలు





జూలూరుపాడు, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:

మండలంలో ఈ నెల 7 నుంచి 15వ తేదీ వరకు జరిగే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని అన్ని పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. సూరారం, నల్లబండబోడు పంచాయతీల్లో జరిగిన గ్రామసభల్లో అధికారులు పలు సూచనలు చేశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పలు తీర్మానం చేశారు. పంచాయతీల్లో చేపట్టే పారిశుధ్య కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు హరిబాబు, పద్మ, డీవైఆర్‌వోలు లక్ష్మీనర్సు, ధనలక్ష్మి, ఎఫ్‌బీవోలు కిషన్, నరసింహారావు, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



జూలూరుపాడు, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:

బాల్క సుమన్ తన స్థాయిని మర్చి కేసీఆర్ వద్ద మెప్పు కోసం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై ఎనుమల రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి చెప్పు చూపిస్తూ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. జిల్లా నాయకులు ప్యాక్స్ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ... బీఆర్‌ఎస్ నేతలు పదవిని కోల్పోయి మతిభ్రమించి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, పది సంవత్సరాల బీఆర్‌ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం వారి తాబేదారిలే బాగుపడ్డారని, ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదని, కేసీఆర్ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దుద్దుకూరు మధుసూధన్‌రావు, ఎల్లంకి చిన్న నాగేశ్వరరావు, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, నున్న కృష్ణయ్య, మంగీలాల్, నర్వినేని పుల్లారావు, కొలిపాక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టువ్యాధిపై ప్రజలకు అవగాహన





చంద్రుగొండ, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో జరిగే గ్రామ సభలకు వైద్య సిబ్బంది, ఎస్ఎల్‌పీసీ కుష్టు వ్యాధిపై అవగాహన ప్రచారాలు నిర్వహించారు. చంద్రుగొండ పంచాయతీ కార్యాలయంలో జరిగే గ్రామసభలో ఎంపీడీవో రేవతి అధ్యక్షతన ఎస్ఎల్‌పీసీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శరీరంపై రాగి రంగు, లేత గోధుమ రంగు మచ్చలు, స్పర్శలేని మచ్చలు, కాళ్లకు, చేతులకు, పాదాలకు తిమ్మిర్లు ఉండటం, చర్మం నూనె పూసినట్లు ఉండటం, చేతి వేళ్లు వంగి పనిచేయలేకపోవడం ఇవి కుష్టువ్యాధి లక్షణాలు, వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స చేయడం వల్ల అంగ వైకల్యం రాకుండా కాపాడవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఉపేందర్, ఏఎన్ఎం పుల్లమ్మ, సిస్టర్ రాధ, రుక్మిణి, లక్ష్మీ పాల్గొన్నారు.

### పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

జూలూరుపాడు, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:

జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రంగా ఉంచుకో వాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో అప్రమ త్తంగా ఉండాలని, గంజాయి మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల అసాంఘిక శక్తులను శిక్షించాలని అన్నారు. ఆయన వెంట సీఐ శ్రీనివాస్, ఎస్సై జీవన్‌రాజు, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.




## పర్యావరణానికి పెనుముప్పు అటవీ అభివృద్ధి సంస్థ



ములకలపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :

పర్యావరణ సమతుల్యతకు పెనుప్రమాదంగా తెలంగాణ అటవీ అభివద్ధి సంస్థ మారిందని ఆదివాసీ హక్కులు, సంస్కృతి, సాంప్రదాయం, వనరుల పరిరక్షణ సమితి(ఆదివాసీ జీవన విధానం) నాయకులు సోయం బాబూరావు ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన ఆ సంఘం సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో సుమారు 8వేల ఎకరాల అటవీ భూములను ఎఫ్‌డీసీ లీజుకు తీసుకుందని చెప్పారు. అసంబద్ధ లీజుతో గత 48 ఏళ్లుగా ఈ భూములను అటవీ అభివృద్ధి సంస్థ రూ.8 లీజు చెల్లిస్తూ కార్పోరేట్ వ్యవసాయం చేస్తుందన్నారు. కేవలం జామాయిల్ తోటలు పెంచి పర్యావరణ సమతుల్యతకు పెనుప్రమాదంగా మారిన ఎఫ్‌డీసీని రద్దుచేసి ఆ భూములను ఆదివాసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీ సబ్‌డివిజన్ కార్యదర్శి కుంజా కృష్ణ, ఆదివాసీ నాయకులు కారం వెంకటేష్, మడివి రాంబాబు, తాటి రవి, ఈసం విజయరావు పాల్గొన్నారు.

## గర్భిణులకు సామూహిక సీమంతాలు



ములకలపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రింగిరెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు అధికారులు బుధవారం సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సీడీపీవో జ్యోతి పాల్గొని మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి గర్భిణి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రభుత్వం అందించే పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంజయ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సామ్రాజ్యం, కార్యకర్తలు వసంత, రాజేశ్వరి, సీత, కార్యకర్తలు గర్భినులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఏఐఎస్‌ఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఎస్పీ




కొత్తగూడెం, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:

ఏఐఎస్‌ఎఫ్ క్యాలెండర్‌ను కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ ఆవిష్కరించారు. ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘం విద్యార్థులను చైతన్యం తెచ్చే విధంగా మసలుకోవాలని నేటి సమాజంలో విద్యార్థులు యువకులు మద్యం, మత్తుకు బానిసలు కాకుండా అసంఘటిత కార్యక్రమాలకు పాల్గొనకుండా అఖిలభారత విద్యార్థి సమైక్య ఏఐఎస్‌ఎఫ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫహీం దాదా, హరీష్, గోవిందు, శ్రీను, ప్రతాప్, రణధీర్‌లు పాల్గొన్నారు.

# 'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించేలా హెచ్ఎంలు కృషి చేయాలి

**- ఉతీనతర్ణత శాతంలో జిల్లాను మొదటి ఐదు స్థానాలలో ఉంచాలి**
**- మిగిలిన 40 రోజులు ఎంతో ముఖ్యం**
**- గత ఏడాది 50 శాతం కంటే తక్కువ ఉత్తీర్ణత రావడానికి గల కారణాలపై సమీక్ష**
**- ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 7 - (ప్రభాతవార్త):




పదవ తరగతి పరీక్షల్లో జిల్లా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని అధనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.రాంబాబు అన్నారు. బుధవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో మండల విద్యాధి కారులు, హెచ్ఎంలతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి కనీసం పాసయ్యే విధంగా చూడాలన్నారు. పరీక్షలు ప్రారంభమయ్యే నాటికి 2 లేదా 3 సార్లు విద్యా ర్థులు, తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు వారికి వివరించాలని అన్నారు. ఉత్తీర్ణత శాతంతో జిల్లాను మొదటి ఐదు స్థానాల్లో ఉంచాలని, దాని సాధన కోసం ఈ 40 రోజులు ప్రధానో పాధ్యా యులు, ఉపాధ్యాయులు కష్టపడాలన్నారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు అత్యవసరమైతే ఉన్నతాధికారుల అనుమతితో సెలవు మంజూరు చేయించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లు ఉన్నారని, ప్రతీరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. అంతకుముందు గత ఏడాది 50 శాతం కంటే తక్కువ ఉత్తీర్ణత రావడానికి గల కారణాలను విశ్లేషించారు. అదే విధంగా వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రధానోపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్క్ సర్దుబాటులో భాగంగా ఇతర పాఠశాలలకు కేటాయించిన ఉపాధ్యాయులను గురువారం సాయంత్రం లోపు రిలీవ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర చారీ, పరీక్షల సహాయ కమీషనర్ మాధవరావు, ఎంఈవోలు, సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్లు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

# చరిత్ర విభాగంలో ప్రొఫెసర్ అరుణకు డాక్టరేట్

**- అభినందించిన ఆచార్యులు మనోహర్ మల్లారెడ్డి**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 7 - (ప్రభాతవార్త):



పాత కొత్తగూడెంలో ఉన్న గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగ అధిపతిగా అధ్యాపకులుగా అరుణ విధులు నిర్వహించారు. కాకతీయ యూనివర్సిటీ డీన్ ఆఫ్ సోషల్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ మనోహర్ మల్లారెడినడ సారధ్యంలో హైదరాబాద్ సంస్థానంలో మహిళా విద్యాభివృద్ధి 1853-1940 అనే అంశంపై పరిశోధన సమర్పించి డాక్టరేట్ డిగ్రీని పొందారు. నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం మండలాపురం గ్రామానికి చెందిన అరుణ చరిత్ర విభాగంలో డాక్టరేట్ అందుకోవడంతో పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేశ్వరి, అరుణని ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం కూడా వీరికి అభినందనలు తెలిపారు.

# కార్మికుల హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుంది

చండ్రుగొండ, ఫిబ్రవరి 7 - (ప్రభాతవార్త):



కార్మికులు, కర్షకుల హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని సీపీఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ పార్టీ జిల్లా నాయకుడు ఎస్కే ఉమర్ విమర్శించారు. మండల కేంద్రంలోని చండ్రుగొండలో సీపీఎం పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఉమర్ మాట్లాడుతూ... ఈ నెల 16న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్పోరేట్ సంస్థలకు, బడా వ్యాపార వర్గాలకు పెద్దపీట వేస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక వర్గాల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలు ఈ సమ్మెకు సహకరించాలని కోరారు. పెద్దిని వేణు, విప్పర్ల వెంకటేశ్వర్లు, బొర్రా కేశవులు, వరికూటి వెంకట్రావ్, జడ శ్రీను, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం

జూలూరుపాడు, ఫిబ్రవరి 7 - (ప్రభాతవార్త):



బాల్క సుమన్ తన స్థాయిని మర్చి కేసీఆర్ వద్ద మెప్పు కోసం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై ఎనుమల రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి చెప్పు చూపిస్తూ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. జిల్లా నాయకులు ప్యాక్స్ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ... బీఆర్ఎస్ నేతలు పదవిని కోల్పోయి మతిభ్రమించి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం వారి తాబేదారిలే బాగుపడ్డారని, ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదని, కేసీఆర్ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దుద్దుకూరు మధుసూధన్‌రావు, ఎల్లంకి చిన్న నాగేశ్వరరావు, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, నున్న కృష్ణయ్య, మంగీలాల్, నర్వినేని పుల్లారావు, కొలిపాక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

జూలూరుపాడు, ఫిబ్రవరి 7 - (ప్రభాతవార్త):



మండల కేంద్రమైన జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించి ఎప్పటి కప్పుడు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, గంజాయి మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల అసాంఘిక శక్తులను శిక్షించాలని అన్నారు. ఆయన వెంట సీఐ శ్రీనివాస్, ఎస్సై జీవన్‌రాజు, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

# అన్ని పంచాయతీల్లో గ్రామసభలు

జూలూరుపాడు, ఫిబ్రవరి 7 - (ప్రభాతవార్త):



మండలంలో ఈ నెల 7 నుంచి 15వ తేదీ వరకు జరిగే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని అన్ని పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. సూరారం, నల్లబండబోడు పంచాయతీల్లో జరిగిన గ్రామసభల్లో అధికారులు పలు సూచనలు చేశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పలు తీర్మానం చేశారు. పంచాయతీల్లో చేపట్టే పారిశుధ్య కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు హరిబాబు, పద్మ, డీవైఆర్‌వోలు లక్ష్మీనర్సు, ధనలక్ష్మీ, ఎఫ్‌టీవోలు కిషన్, నరసింహారావు, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో గ్రామసభలు

**- రుద్రంపూర్, గౌతంపూర్, త్రీఇంక్లైన్ పంచాయతీల్లో నిర్వహణ**

చుంచుపల్లి, ఫిబ్రవరి 7 - (ప్రభాతవార్త):

పంచాయతీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణపై మండలంలోని రుద్రంపూర్, గౌతంపూర్, త్రీ ఇంక్లైన్ పంచాయతీల్లో బుధవారం గ్రామసభలు నిర్వహించారు. పంచాయతీరాజ్ మంత్రి వర్యులు సీతక్క, ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్ సుల్తానియా, కలెక్టర్ల ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పంచాయతీల్లో ఈ గ్రామసభలు జరుగుతున్నాయి. చుంచుపల్లి మండలంలోని 18 పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచయాతీల ప్రత్యేక అధికారుల నేతృత్వంలో గ్రామసభలు నిర్వహించి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీవో గుంటి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ... సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన అమలులోకి వచ్చిందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ తొమ్మిది రోజులు జరగబోవు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం, స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లోని రోజువారి పనులు షెడ్యూల్ ప్రకారం ఏ రోజు ఏ కార్యక్రమాలు జరుగుతున్న విషయాన్ని తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బదావత్ శాంతి, వైస్ ఎంపీపీ, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కుష్టువ్యాధిపై ప్రజలకు అవగాహన

చండ్రుగొండ, ఫిబ్రవరి 7 - (ప్రభాతవార్త):

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో జరిగే గ్రామ సభలకు వైద్య సిబ్బంది, ఎస్ఎల్‌పీసీ కుష్టు వ్యాధిపై అవగాహన ప్రచారాలు నిర్వహించారు. చండ్రుగొండ పంచాయతీ కార్యాలయంలో జరిగే గ్రామసభలో ఎంపీడీవో రేవతి అధ్యక్షతన ఎస్ఎల్‌పీసీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శరీరంపై రాగి రంగు, లేత గోధుమ రంగు మచ్చలు, స్పర్శలేని మచ్చలు, కాళ్లకు, చేతులకు, పాదాలకు తిమ్మిర్లు ఉండటం, చర్మం నూనె పూసినట్లు ఉండటం, చేతి వేళ్లు వంగి పనిచేయలేకపోవడం ఇవి కుష్టువ్యాధి లక్షణాలు, వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స చేయడం వల్ల అంగ వైకల్యం రాకుండా కాపాడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఉపేందర్, ఏఎన్ఎం పుల్లమ్మ, సిస్టర్ రాధ, రుక్మిణి, లక్ష్మీ పాల్గొన్నారు.

# బల్లిపెట్ ఫిల్టర్‌బెడ్‌ను సందర్శించిన ఏఐటీయూసీ నాయకత్వం

కొత్తగూడెం, ఫిబ్రవరి 7 - (ప్రభాతవార్త):

కార్పోరేట్‌లోని ఫిల్టర్‌బెడ్‌లో మంచినీటి సరఫరా పరిస్థితులను ఏఐటీయూసీ ప్రతినిధులు పరిశీలించడానికి సివిల్ విభాగం అధికారి అయిన సివిల్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవితో కలిసి పరిశీలించారు. మంచినీటి ఛాంబర్‌ను, క్లోరినైజేషన్ ప్లాంట్‌ను పరిశీలించి కార్మిక వాడల్లో పరిశుభ్రమైన మంచినీటిని సరఫరా చేయాల్సిందిగా కోరారు. అందుకు స్పందించిన సివిల్ అధికారి ఛాంబర్ల పర్యవేక్షణ గురించి, అందులో నీటిలో పేరుకుపోతున్న నాచు, అదే విధంగా ఆయిల్ పేరుకు పోతుందని దానిని ప్రతీరోజు శుభ్రం చేయడానికి మనుషుల్ని కేటాయిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగా వెంకట్, వీరస్వామి, రమణమూర్తి, రాములు, గట్టయ్య, నీతిన్, క్రిష్టఫర్, బడుగు రమేష్‌లు పాల్గొన్నారు.



# జనావాసాల మధ్య హాస్పిటల్ వ్యర్థాలు పడవేయడంపై స్థానికుల కన్నెర్ర





**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** మంగళవారం రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో ప్రాంతంలో హాస్పిటల్స్ వ్యర్థాలను తీసుకుని వచ్చిన ట్రాక్టర్ ఖమ్మం టీఎన్జీఓస్ కాలనీ నివాస ప్రాంతంలో డంపింగ్‌కి పోయే రోడ్ పక్కనే పోసి వెలుతుంటే కాలనీ వాసులు వెంటపడి పట్టుకొని వచ్చి రెండవ పట్టణ పోలీసులకు ట్రాక్టర్‌ను అప్పగించి పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టారు. బుధవారం ఉదయం మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, ఏఈ మల్లెల శ్రీనివాస్‌లు వచ్చి హాస్పిటల్ వ్యర్థాలను పరిశీలించారు. డీఎం అండ్ హెచ్‌ఓకి మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ సంబంధిత మెడికల్ షాపు మీద కంప్లైంట్ చేస్తాము అన్నారు. భవిష్యత్‌లో మరల ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డంపింగ్ వలన నీరు కాలుష్యం, గాలి కాలుష్యం అయి కాలనీవాసులు అనేక అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్నారు. కావున వెంటనే ఇక్కడనుండి డంపింగ్ తరలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తొండల సత్యనారాయణ, బొడా వీరన్న, సంద్ర వెంకటేశ్వర్లు, లెనిన్, క్రాంతి, నాగా చారి, కంకణాల బాబు, మద్దినేని నాగేశ్వరరావు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## బీఈడి విద్యార్థికి ఆర్థిక చేయూత

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మంలో బీఈడి చేస్తున్న నిరుపేద విద్యార్థినికి పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ చేయూతగా నిలిచింది. ఖమ్మం నగరానికి చెందిన వెంపటి హర్షిణి కుటుంబ ఆర్థిక పరిస్థితులు తన చదువుకు ఇబ్బంది పెడుతున్న విషయం తెలుసుకొన్న పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ చేయూతగా నిలిచింది. బుధవారం సాయంత్రం బియిడి కళాశాల ప్రిన్సిపాల్ ఎం.నవీన్ సమక్షంలో హర్షిణికి ఆర్థిక చేయూతగా రూ.15,000 చెక్కును ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య అందించారు. ఈ కార్యక్రమంలో మాధురి పాల్గొన్నారు. ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత నందిస్తున్న విశ్రాంత ఉపాధ్యాయులు, ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్యను ప్రిన్సిపాల్ నవీన్ అభినందించారు.



## నేడు పెద్దమ్మగుడిలో రుద్రహోమం



**పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:** ప్రతీ మాసంలో మాస శివరాత్రి రోజున జరిగే రుద్రహోమం కార్యక్రమాన్ని గురువారం ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రజినికుమారి తెలిపారు. ఈ హోమంలో పాల్గొనే భక్తులు ముందుంగా గాని, అదే రోజు కానీ రూ.1516 చెల్లించి గోత్రనామాలు నమోదు చేసుకొని హోమంలో పాల్గొనాలని, పాల్గొన్న దంపతులను శేషవస్త్ర ప్రసాదాన్ని అందజేయడం జరుగుతుందని, ప్రత్యేక్షంగా పాల్గొనలేని భక్తుల పేర సంకల్పం చేసి హోమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పూర్తి వివరాలకు 9866923261, 6303408458 నంబర్లను సంప్రదించాలని అన్నారు.

## IIన రాష్ట్రస్థాయి
## పద్మశాలీ వధూవరుల పరిచయ వేదిక

**పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:** పద్మశాలి కుల బంధువుల తమ పిల్లల వివాహ సంబంధాల కోసం చాలా ఇబ్బంది పడుతున్న పద్మశాలీ ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో పద్మశాలీ వధూవరుల పరిచయ వేదికను 2015 సంవత్సరంలో ప్రారంభించారు. ప్రారంభించి నేటికి సుమారు 500 జంటలకు పైగా పెండ్లి సంబంధాలు కూదుర్చడం జరిగింది. ఎలాంటి వ్యయ ప్రయాసలు లేకుండా వివాహాలు కుదుర్చడం వల్ల పలువురు వారి సంతోషాన్ని వ్యకనత పరుస్తూ కేవలం సేవాభావ దృక్పదంతో వేం చేస్తున్న ఈ కార్యక్రమాన్ని ఆదరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సంవత్సరం 8వ వార్షిక రాష్ట్రస్థాయి పద్మశాలీ వధూవరుల వివాహ పరిచయ కార్యక్రమాన్ని వరంగల్‌లో 11వ తేదీన ఆదివారం మద్యాహ్నం 1.30 గంటలకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మరింత సమాచారం కోసం 9704360703 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## జెన్కో రాష్ట్రస్థాయి క్రీడల్లో 5,6 దశల క్రీడాకారుల ప్రతిభ

- అభినందించిన సీఈ ప్రభాకర్‌రావు



**పాల్వంచ, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:** కేటీపీఎస్ 5,6 దశల బాస్కెట్ బాల్, హాకీ క్రీడాకారులకు సీఈ ఎం. ప్రభాకర్‌రావు ఘన సన్మానం చేశారు. ఈ నెల 3 నుంచి 5వ తేదీ వరకు కేటీపీఎస్ 5,6 దశల స్పోర్ట్స్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జెన్కో రాష్ట్రస్థాయి పోటీల్లో బాస్కెట్‌బాల్, హాకీ టోర్నమెంట్లుఓ పాల్గొని ప్రతిభ కనపర్చిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా సీఈ మాట్లాడుతూ... క్రీడలు శారీరకంగా, మానసికంగా ఎంతో మేలు చేస్తాయని అన్నారు. టీఎస్ జెన్కో స్థాయి క్రీడలలో మన కేటీపీఎస్ 5,6 దశలకు మంచిపేరు తీసుకొచ్చిన ఉద్యోగులను పేరుపేరున అభినందించారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ 5,6 దశల స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్, చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్‌రావుతో పాటు కేటీపీఎస్ 5,6 దశల స్పోర్ట్స్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ ఎస్ఈ మోక్షవీర్, స్పోర్ట్స్ కౌన్సిల్ వీరస్వామి, వైటీఎంకే రాజు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి కాలేజీలో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం

- సైబర్‌క్రైమ్ డీఎస్పీ కృష్ణయ్య

**లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సైబర్ క్రైం డీఎస్పీ కృష్ణయ్య అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని కృష్ణవేణి జూనియర్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజలు తమ వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని, ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్‌పే, ఫోన్‌పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని, వచ్చే మెసేజ్‌లను స్పందించకూడదని అన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు. సైబర్ క్రైమ్ కు గురైన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి ఎస్సై సంతోష్, సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.








## జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- కార్మికులు విధులు బహిష్కరించి ఆందోళన
- ఆందోళన రెండు నెలల జీతాలు విడుదల చేసిన జిల్లా అధికారులు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల జీతాలు చెల్లించాలని కోరుతూ సిఐటియు ఐఎఫ్‌టియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మికులు విధులు బహిస్కరించి ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటియు జిల్లా అధ్యక్షుడు తుమ్మ విష్ణువర్ధన్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి.రామయ్య పాల్గొని మాట్లాడుతూ.. జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, ఫలితంగా కార్మికులు వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు. జీతాలు ఇవ్వని కాంట్రాక్టర్‌పై చర్యలు వెంటనే తీసుకోవాలని జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికుల సమస్యలకు జోక్యం చేసుకొని సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయులు వై.విక్రమం, ఎన్.నాగేశ్వరరావు, జిల్లా నాయకులు కే.శ్రీను, యూనియన్ నాయకులు విజయమ్మ, వెంకటరమణ, అంబేద్కర్, ఉపేందర్, రాములమ్మ, రాధ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## శివశక్తుల నృత్యాలతో పసుపు కుంకుమలతో
## గద్దె మీదకి ఎక్కిన సమ్మక్క సారక్క



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** నాయుడుపేట సుతారి బజార్ నందు జయమ్మ, మంగయ్య ఆధ్వర్యంలో సమ్మక్క సారక్క జాతరలో ముందుగా ఏ విధంగా జరుగుతుందో అదే విధంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శివశక్తుల నృత్యాలతో, డీజే సౌండ్‌తో, డప్పు వాయిద్యాలతో, గ్రామస్తుల ఆట పాటలతో, మహిళలు బోనాలు ఎత్తుకొని పసుపు కుంకుమలతో వెంకీ స్వామి చౌదరి ఇంటి దగ్గర ఉన్న గద్దెలపై వనదేవతలను నిల్చోపెట్టారు. సమ్మక్క సారక్కనే మేడారం నుండి ఏవిధంగా తీసుకొస్తారో అదేవిధంగా గద్దెల మీదకు తీసుకురావడం జరిగింది అన్నారు. పండితాపురం శ్రీను చౌదరి స్వామి, యజ్ఞాపురం లక్ష్మి నరసయ్య స్వామి, చిలకోడి పేట మహి స్వామి, తాటిపూడి రాజా స్వామి, నిత్య, దుర్గ, వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి చేనేత హస్తకళ ప్రదర్శనను ప్రారంభించిన
## అమ్మ ఫౌండేషన్ చైర్మనమల్లు నందిని

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** మయురి సెంటర్ పెవిలియన్ గ్రౌండ్ మైదానంలో ఖమ్మం ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలతో ఏర్పాటు చేసిన శ్రీ సాయి చేనేత హస్తకళ ప్రదర్శనను అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ నెల 28వ తేదీ వరకే ఉంటుందని, ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు తెరవబడి ఉంటుందని, కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కంభంపాటి పద్మజ శ్రీనివాస్ కోరారు. ఉత్పతిదారులచే నేరుగా తయారీ, అమ్మకలు జరుగుతాయని అన్నారు.



## గ్రామ పంచాయతీలలో ప్రత్యేక పారిశుద్ధ్యకార్యక్రమాలు




*అశ్వాపురం,ఫిబ్రవరి07,ప్రభాతవార్త.*

మండలంలోని 24గ్రామ పంచాయతీలలో ప్రత్యేక పారిశుద్ధ్యకార్యక్రమాలు నిర్వహించాలని బుధవారం ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు గ్రామసభలు నిర్వహించారు.మొండికుంట మల్లెలమడుగు పంచాయతీల గ్రామసభలకు ముఖ్య అతిధిగా ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరై మాట్లాడుతూ గత సర్పంచులు గులాబీ కండువా కప్పుకున్న వారికే సంక్షేమ పథకాలు వర్తిస్తాయని బాహాటంగా చెప్పారని అధికారులు వారికి వత్తాసు పలికారని ప్రస్తుత ప్రభుత్వంలో అలాంటి పరిస్థితిలేదని అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు.ప్రత్యేక అధికారిగా నియమితులైన తహశీల్దార్ బి స్వర్ణ గ్రామసభలకు హాజరై మాట్లాడుతూ నేటినుండి వారంరోజుల పాటు చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు.మల్లెలమడుగులో నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులు పలు సమస్యలను తహశీల్దార్ దృష్టికి తెచ్చారు.గత సర్పంచ్ హయాంలో జరిగిన పనులు అసంపూర్తిగా మిగిలాయని వైకుంఠధామం రైతువేదికలో మరుగుదొడ్లు పూర్తికాలేదని,పల్లెప్రకృతివనం బృహత్ పల్లె ప్రకృతివనంలో మొక్కలే లేవని గ్రావెల్ రోడ్లు నాణ్యతలేని సీతారామ ప్రాజెక్టు మట్టితో పోశారని తెలిపారు.గ్రామసభలో ఎంపీటీసీ బేతం రామకృష్ణ మాజీ సర్పంచ్ సర్గం బాలనర్సయ్య మాజీ ఉపసర్పంచ్ కమటం వెంకన్న కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మానాది సైదులు ప్రధాన కార్యదర్శి చెంచల రాము ఆర్ఐ నాగమణి పంచాయతీ కార్యదర్శి జ్యోతిరెడ్డి ఏఎన్ఎంలు వీఓఏలు ఆశావర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రేమజంటకు వివాహం



*అశ్వాపురం,ఫిబ్రవరి07,ప్రభాతవార్త.*

గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్న ప్రేమజంటకు దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ కమిటి చైర్మన్ బివి రాజు కళ్యాణి ఆదేశానుసారం జిల్లా అధ్యక్షురాలు మద్దెల అన్నపూర్ణ ఆధ్వర్యంలో బుధవారం మొండికుంట సమీపంలోని పాలవాగువద్ద వున్న సాయిబాబా ఆలయంలో దిశ కమిటిసభ్యులు వివాహం జరిపించారు.వివరాల్లోకెలితే మండలకేంద్రంలోని కాల్వబజార్‌కు చెందిన రేగడి మేఘన మహబూబాబాద్‌కు చెందిన ఎస్కే రహీం ఒకరినొకరు పరస్పరం ప్రేమించుకున్నారు.ఇరువురి కుటుంబసభ్యులు ప్రేమ వివాహానికి ఒప్పుకోకపోవడంతో దిశ కమిటిని ఆశ్రయించగా వారు వివాహం జరిపించారు.ఈ కార్యక్రమంలో దిశ కమిటి జిల్లా ఉపాధ్యక్షురాలు పూజల లక్ష్మి బేబీ శారద మంగ స్రవంతి మేరీ తదితరులు పాల్గొన్నారు.

## బాల్కా సుమన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

*పినపాక, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెప్పుతో కొడతానంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన బాల్కా సుమన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల గొడిశాల రామనాథం డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్‌తో కేటీఆర్ అలాంటి వ్యాఖ్యలు చేయించారని ఆయన ఆరోపించారు. తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఓడించిన నాయకులకు బుద్ధి రాలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిపై పరుష పదజాలంతో వ్యాఖ్యలు చేయడం బాల్క సుమన్‌కు తగదన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మదార్ సాహెబ్, నియోజకవర్గ కన్వీనర్ బషీరుద్దీన్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు జాడి రాంబాబు, ఎస్‌టి సెల్ అధ్యక్షులు యలం బుజ్జిబాబు, బిసి సెల్ అధ్యక్షులు పొనగంటి సమ్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమరం రమేష్, సోషల్ మీడియా అధ్యక్షులు తాళ్లూరు కాంతారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండేరు పుల్లయ్య, ఉడుముల లక్ష్మారెడ్డి, ఆదినారాయణ, ఎట్టి కార్తిక్, వర్మ, నల్లూరి రామచంద్రయ్య, నగేష్, కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మంతోగులో హెల్త్ క్యాంపు



*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి7 :*

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని బుగ్గ, ఖమ్మంతోగు, బుడుగుల గ్రామాల్లో హెల్త్ క్యాంపు నిర్వహించారు. తొలుత గ్రామాల ప్రజలకు డాక్టర్ డాక్టర్ శివకుమార్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం జాతీయ కుష్టి వ్యాధి నిర్మూలనలో భాగంగా లెప్రసీపై అవగాహన కల్పించారు. కుష్టి రహిత సమాజాన్ని సాధిద్దామని పిలుపు నిచ్చారు. ఈ నెల 14 వరకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిశాంత్‌రావు, వైద్య సిబ్బంది లింగ్యానాయక్, పుష్పరాణి, రాంప్రసాద్, రవి, కౌసల్య, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## రమా బాయి అంబేద్కర్ జయంతి

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి7:*



మణుగూరు మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలను బీఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు నల్లగట్ల రఘు, మధు, కృష్ణ, వెంకటేశ్వర్లు, మల్లి ఖార్జున్‌రావు, సింగరాజు, కుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యసేవలు
### పెరుగుతున్న సాధారణ ప్రసవాలు



*పినపాక, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త*

ప్రభుత్వ వైద్యశాలలో సైతం కార్పొరేట్ స్థాయి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న నేపథ్యంలో సాధారణ ప్రసవాలు అధికం అవుతున్నాయి. ప్రభుత్వ వైద్యులు రోగులకు వైద్య సేవలు అందించడమే కాకుండా గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యసేవలతో పాటు రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేయడం జరుగుతుంది. మండల కేంద్రంలోని గల ప్రాథమిక వైద్యశాలలో బుధవారం వైద్యురాలు దుర్గా భవాని ఆధ్వర్యంలో ఇ.బయ్యారం గ్రామానికి చెందిన శ్రావణికి సాధారణ ప్రసవం చేశారు. అనంతరం వైద్యురాలు దుర్గాభవాని మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో అన్ని రకాల వైద్యసేవలు అందిస్తున్నామని, సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. బుధవారం శ్రావణి అనే మహిళకు సాధారణ ప్రసవం అందించగా తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నట్టు, పాప బరువు 2.8 కేజీలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సరి, రాజ మనోహరి పాల్గొన్నారు.






## కోల్ ట్రాన్స్ పోర్టులో కేసీహెచ్‌పీ కీలక పాత్ర

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి7:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కోల్ ట్రాన్స్ పోర్టులో కేసీహెచ్‌పీ కీలక పాత్ర అని ఏరియా జీఎం, మల్టీ డిపార్టుమెంటల్ కమిటీ కన్వీనర్ దుర్గం రామచందర్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీ, వర్క్‌షాప్, స్టోర్స్ వద్ద నిర్వహించిన ఏరియా మల్టీ డిపార్టుమెంటల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరం అంకిత బావంతో పనిచేయాలని అన్నారు. తొలుత మన సంస్థ, మన గని, మన బాధ్యత అనే అంశాలపైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈనెల 10 వరకు ఏరియాలో మల్టీ డిపార్టుమెంటల్ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా, పీకేఓసీ అధికారులు వీసం కృష్ణయ్య, యం. నర్సిరెడ్డి, సలగల రమేష్, కే. వెంకట్రావు, అనురాధ, వీరభద్రరావు, శ్రీనివాస్, ఏరియా కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిద్య,కృష్ణ వేణి ఫెయిర్ వెల్ ఉత్సవం..



*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి7 :*

మణుగూరు మండలం రథంగుట్ట అర్బన్ పార్కు నందు బుధవారం శ్రీవిద్య కృష్ణవేణి జూనియర్ కాలేజ్ విద్యార్ధుల ఫెయిర్ వెల్ డే




కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల కరస్పాండెంట్ పుచ్చకాయల శంకర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణ అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని అన్నారు. విద్యతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు క్రీడలలోకూడా పాల్గొనేలా ప్రోత్సహించాలని, వారిల్లో ఉన్న ప్రతిభను గుర్తించి చైతన్యవంతులని చేయాలని అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో శ్రీవిద్య డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ బద్దం శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు నూకారపు రమేష్‌చౌదరి, సారంగపాణి, ప్రిన్సిపాల్ పి. నాగేశ్వరరావు, ప్రతాప్‌రెడ్డి, వట్టం రాంబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి7:*



మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మణుగూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సైబర్ నేరాలపై ఎస్సై ఎస్. శ్రీను అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ మొబైల్ భద్రత, పెట్టుబడి, మోసాలు, ఆన్‌లైన్ బెట్టింగులు, సైబర్ మెసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస్, ఏఎస్సై మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే సర్కార్ ధ్యేయం: ఎమ్మెల్యే కోరం







**కామేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:**
పారిశుద్ధ్యమే ప్రగతికి నాంది అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆరోగ్యమే అభివృద్ధికి మూలాధారమని స్పష్టం చేశారు. బుధవారం కామేపల్లి పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన పారిశుద్ధ్య వారోత్సవాల సభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజల అభివృద్ధి సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. 6 సంక్షేమ పథకాల్లో ఇప్పటికే 4 పథకాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పునర్ నిర్మించడంతో దానిని ప్రారంభించారు. హరిజనవాడ అంగన్వాడీ కేంద్రానికి పంచాయితీ నిధుల నుండి విద్యుత్ సౌకర్యం కల్పించడంతో దానిని కూడా ప్రారంభించారు. ప్రముఖ కాంట్రాక్టర్ రామళ్ల రాంమ్మూర్తి కుర్చీలు, ఫ్యాన్లు వితరణగా అందజేసినందుకు ఎమ్మెల్యే ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. కాగా కామేపల్లి ప్రభుత్వ ఆస్పత్రిని 24గంటల ఆస్పత్రిగా మార్చాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేత ఎన్వీ రాకేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, సీడీపీవో ఎన్. దయామణి, వైద్య అధికారులు నెల్లూరి చందన, జి. శిరీష, ఎస్సై పి. ప్రవీణ్‌కుమార్, కామేపల్లి పంచాయితీ స్పెషలాఫీసర్ బి. తారాదేవి, గ్రామ పంచాయితీ కార్యదర్శి పి. అనిల్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వి. లలితమ్మ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, వైఎస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, సునీతలక్ష్మీనారాయణ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్, షేక్ ఫత్తే మహమ్మద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు జి. రాంబాబు, డి. సుందరం, మాజీ సర్పంచ్ అజ్మీర అర్జున్, బి. నర్సింహనాయక్, రాయల లక్ష్మయ్య, వేణు, బ. ా ఎ్ ని ం గ్ , అ ం త ో ట ి అచ్చయ్య, వైద్యసిబ్బంది, అంగన్‌వాడి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్ వెలుగులు





**కామేపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:**
అంగన్వాడీ కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నట్లు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. ప్రప్రథమంగా కామేపల్లి హరిజనవాడ అంగన్వాడీ కేంద్రంలో విద్యుత్ సేవలను బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కేంద్రం నిర్వహణ, విద్యాబోధన, లబ్ధిదారుల హాజరు, సిబ్బంది పనితీరు, పౌష్టికాహారం పంపిణీ, ఐసీడీఎస్ సేవలు, కిచెన్ గార్డెన్ తదితర అంశాలను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేసి కేంద్రంలో పిల్లలతో ముచ్చటించారు. తల్లులు, గర్భిణీలు, పిల్లలు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం అభివృద్ధికి, గర్భిణీలు, తల్లులు, పిల్లల సౌకర్యార్థం గోపాలపురం కాలనీకి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ రామళ్ళ రామ్మూర్తి కుర్చీలు, ఫ్యాన్లను వితరణగా అందించినందుకు ఎమ్మెల్యే కోరం కనకయ్య శాలువా కప్పి రామ్మూర్తి, రాణి దంపతులను సత్కరించి వారి సేవలను కొనియాడారు. పండుగ వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. విజయభాస్కర్‌రెడ్డి, తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్, పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ బి. తారాదేవి, సీడీపీవో నారపరాజు దయామణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి. లలితమ్మ, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, షేక్ ఫత్తే మహమ్మద్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాంబు, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ దొడ్డిగర్ల సుందరం,
మండల నాయకులు రాయల లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ అజ్మీర అర్జున్, అజ్మీర హరినాయక్, అజ్మీర రాజునాయక్, కొర్ర రాములు, పంచాయితీ కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, అంగన్వాడీ టీచర్లు పిడమర్తి ఉపేంద్రమ్మ, వై. జ్ఞానమ్మ, ఏ. నిర్మల, ఎస్. సత్యవతి, డి. వసంత, తల్లులు, పిల్లలు, గర్భిణీలు, బానోత్ నర్సింహానాయక్, బి. నాగరాజు, బి. నాగేంద్రబాబు, పాటిడండ్ల ప్రసాద్, పీఆర్ ఏఈ పి. వాసు, ట్రాన్స్‌కో లైన్‌మెన్ ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గతం కంటే గొప్పగా జాతర జరగాలి

**తీర్థాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయండి**

**సమీక్షా సమావేశంలో అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం**

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త**
గతం కంటే గొప్పగా తీర్థాల సంగమేశ్వరుని జాతర జరిగేలా ఏర్పాటు చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రి పొంగులేటి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్‌తో కలిసి తీర్థాల సంగమేశ్వరుని స్వామి దేవాలయంలో జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 7 నుంచి 11 వరకు ఐదు రోజుల పాటు తీర్థాల జాతర జరగనున్నట్టు ఆయన తెలిపారు. సుమారు 5 నుంచి 6 లక్షల మంది భక్తులు జాతరకు రానున్నట్లు అంచనా ఉందన్నారు. పారిశుధ్య పరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

గ్రామ శివారులో పార్కింగ్‌కు శుభ్రం చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరిపోను ఉన్నట్లు , అదనంగా అవసరానికి తాగునీరు నిల్వ చేస్తామన్నారు. తాగునీరు క్లోరినేషన్ చేయనున్నట్లు, పరీక్షలు చేపట్టి, సురక్షిత తాగునీరు అందించనున్నట్టు తెలిపారు. లీకేజీలు నియంత్రించాలన్నారు. స్నానాలకు నదిలో నీటికి చెక్‌డ్యాం నుంచి పంపే ఏర్పాటు చేయలన్నారు. జాతరకు వచ్చే రహదారుల ప్యాచ్‌వర్కు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జాతరకు ఆర్టీసి నుంచి 28 బస్సులు నడపనున్నట్లు, ప్రజలకు ఇబ్బందులు కలకుండా బస్సులు ట్రిప్పులు పెంచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవస్థానం భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి పెద్ద మెక్కలు నాటాలని, భక్తులకు ఆహ్లాదరకమైన వాతావరణం కల్పించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ స్థలం ఒక్క అంగుళం వదలకూడదని మంత్రి అన్నారు. కామంచికల్ వద్ద 125 మీటర్ల మేర రోడ్డు పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. పల్లెగూడెం, గోళ్లపాడు రోడ్డు నిర్మాణానికి సర్వే చేసి ఖర్చు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. కల్యాణ మండపం బ్రహ్మాండంగా కట్టుకుందామని అన్నారు. 90 కెఎల్ ఓహెచ్‌ఎస్‌ఆర్ నిర్మాణానికి చర్యలు తీసుకోఆవలని అన్నారు. నదికి కరకట్ట వదిలి డబుల్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఈ సమీక్షలో జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరామ్, ఖమ్మం ఆర్డీఓ జి. గణేష్, రూరల్ ఎసిపి బస్వారెడ్డి, పిఆర్ ఇఇ పాండురంగ విఠల్, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, మత్స్యశాఖ ఎఇడి అంజనేయ స్వామి, దేవాదాయ శాఖ సూపరిటెండెంట్ గౌరిశంకర్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రామకృష్ణ, ఎంపిడిఓ రవీందర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.




## అక్రమ కట్టడాలపై ఫారెస్టు అధికారుల కోరడా...

**నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు**

**భూమి స్వాధీనం గదలును సీజ్**





**ఇల్లందు, అర్బన్, ఫిబ్రవరి, ప్రబాతవార్త7:**
మండలంలోని సీఎస్‌పీ బస్తీ పంచాయతీ పరిధిలోని రాజీవ్‌నగర్ సమీపంలో అక్రమంగ నిర్మించారంటు అక్కడ ఉన్న కోళ్ళ ఫామ్స్‌ను బుధవారంతెల్లవారుజామున జెసీబిలతో ఫారెస్టు అధికారులు కూల్చివేశారు. నాలుగైదు దఫాలు నోటీలు ఇచ్చినప్పటికి సరైన ఆదారలు లేకపోవటం, ఈ నిర్మాణాలుపూర్తిగా రిజర్వుఫారెస్టు పరిధిలో ఉండటంతో వీటిని కూల్చివేస్తున్నట్లు ఫారెస్టు అధికారులు తెలిపారు. నిర్మాణాలు కూల్చివేసి అట్టి ప్రాంతంలో ఉన్న గదులను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంతం పూర్తిగా ఫారెస్టు పరిధిలో ఉందని హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేశారు. రాజకీయ కక్షతోనే కూల్చివేశారు :బిఆర్ఎస్ కోటయ్య భూముల్లో నిర్మాణాలు కూల్చివేత పూర్తిగా రాజకీయ కక్షతోనే కూల్చివేశారని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఆరోపించారు. రెండు రోజుల క్రితంకూల్చివేసేందుకు వచ్చిన ఇదే అధికారులను అడ్డకోగా వారం రోజులు సమయం ఇచ్చారని అయితే రాత్రికి రాత్రే ఇలాంటి దుశ్చర్యకు పాల్పడటం దుర్మార్గంమన్నరు. ఇటీవల మున్సిపాల్టీలో నెలక వివాదానికి దీన్ని మూడిపెట్టి ఇలా చేయటం సరైంది కాదన్నారు. ఆవిశ్వాసానికి సహకరించలేదనే ఈ చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారుదీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హైకోర్టును సైతం ఆశ్రయిస్తామన్నారు.

## రైల్వేలైన్ పునరుర్ధరణకు కృషి చేస్తాం





**ఇల్లందు, అర్బన్, ఫిభ్రవరి, ప్రబాతవార్త7:**
ఇల్లందులో మూసివేసిన రైల్వే స్టేషన్‌ను బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నూకల నాయరణరెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగ రైల్వే స్టేషన్ చరిత్రమూసివేయటటానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ట్రాకులైన్ కబ్జా వంటి అంశాలను పైతం అడిగి తెలసుకున్నారు. రైల్లే లైనే పునరుర్ధణ కోసంబిజేపి కేంద్ర అధిష్టానం దృష్టికి ,ప్రధాని మోదీ, రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకోని వెళ్ళి సమస్యనఉ పరిష్కారిస్తామన్నారు. అనంతరం బిజేపి అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు నారయణరెడ్డి విస్తృతంగపర్యటించారు. ఈ సందర్బంగ ఎల్‌బిఎస్ నగర్‌లోని బూత్ నంబర్ 83 పరిధిలోని ప్రజలు ఓటర్లతో ముచ్చటించి అక్కడి సమస్యలను అడిగితెలుసుకున్నారు. వార్డులో అంతరగత రోడ్లు అధ్వనంగా ఉన్నయని తాగునీరు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని అయనకు తెలిపారు. అనంతరం అయనస్ధానికంగా ఉన్న బాలికల హైస్కూల్‌లో పర్యటించారు. ప్రధానం ఇక్కడి విద్యార్థులకు సరిపడ టాయిలేట్స్, నీటి సదుపాయం, త్రాగునీరు, డైనింగ్ హాల్‌ఇతర విద్యాపరమైన సమస్యలను విద్యార్థులు అయన దృష్టికి తీసుకోని వచ్చారు. వీటి పై స్పందించిన అయన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రప్రభుత్వంతో పోరాడుతామన్నారు. అయన వెంట నాయకుడలు సురేందర్, శివకుమార్, మహేశ్వర్, గోపికృష్ణ, సంజీవ్‌రెడ్డి, నాగరాజు, సునిత, సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ జమా ఖర్చులకు నేనే జవాబుదారి

**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :** పంచాయితీలో వచ్చే ప్రభుత్వ ఆధాయానికి, ఖర్చులకు ప్రత్యేక అధికారుల పాలన వచ్చిననుండి తానే జవాబుదారిగా ఉంటానని, గత పంచాయితీ లో జరిగిన నిధుల విషయంలో తానేమీ భాద్యుడను కానని ప్రత్యేకాధికారి ,యంపిడివో సిహెచ్ నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. పారిశుధ్య వారోత్సవాల సందర్భంగా పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడారు. గ్రామస్థుల అందరి సహాయసహకారాలతో గ్రామంలో పారిశుధ్య నిర్మూలన సాదిద్దాం అన్నారు. అదే విదంగా పంచాయితీలో ఉన్న నిధులను బట్టి పారిశుధ్య కార్మికులను అధనంగా తీసుకోవాలా..? వద్దా..? అనే విషయాలను గ్రామస్థుల నుండి అభిప్రాయ సేకరణ చేశారు. ప్రతినెలా పంచాయితీ జనాభా ప్రాతిపదికన వచ్చే నిధులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సిపిఐ జిల్లా కమిటి నాయకులు యార్లగడ్డ భాస్కరరావు చేసిన సూచనలు,సలహాలు కొన్నింటిని తప్పకుండా అమలుచేయడానికి ప్రయత్నిస్తామన్నారు. పంచాయితీ భూములు అన్యాక్రాంతం కాకుండా ఉండాలంటే ముందుగా ఖాళీ ప్రదేశాలలో చిరు వ్యాపారులకు దుకాణాల సముదాయాన్ని ఏర్పాటు చేసినట్లైతే వారి నుండి



ప్రతి నెలా కొంతమేరకు ఆదాయవనరులు సేకరించుకోవచ్చు నన్నారు. దాని వలన పంచాయితీలో ఆర్ధిక స్థితిగతులు మెరుగుపడే అవకాశంతో పాటుగా నిరుపేద చిరువ్యాపారులకు ఉపాధి కల్పించినవారవుతారని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకు కొన్నిచోట్ల అద్దెభవనాలు ఉన్నాయని, మరికొన్ని చోట్ల అసలు సెంటర్లే లేవని పంచాయితీ బావులు పూడ్చిన చోట ఉండే స్థలాలలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలకు చొరవచూపాలని కోరారు. నిత్యం దినపత్రికలు చదవడం ద్వారా ప్రజలు విజ్ఞానవంతులు కావడంతోపాటు, రాజకీయంగా పరిపక్వత సాధిస్తారని అందుకు అవసరమైన లైబ్రరీ భవనం ఏర్పాటు చేయాలన్నారు. లైబ్రరీ ఐతే నామ మాత్రంగా ఉందికానీ దానిలో ఉండే లైబ్రేరియన్ ఎప్పుడూ కానరావడంలేదన్నారు. డ్రైనేజీ ల సమస్యలతో వచ్చే వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా పట్టణ నడిబొడ్డులో దుకాణదారులు,వ్యాపారులు డ్రైనేజీలను పూర్తిగా ఆక్రమించడంతో పాదచారులకు, మహిళలకు, ద్విచక్రవాహనదారులకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. అవకాశం ఉన్నంతమేరకు డ్రైనేజికి వెలుపల మాత్రమే వ్యాపారులను ఉంచేవిధంగా చర్యలు తీసుకుంటే పట్టణం విశాలంగా,సుందరంగా ఉండే అవకాశాలు ఉన్నాయని గ్రామస్థులు కొందరు ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో వేసిన సిసిరోడ్ల పరిస్థితి తలాతోక లేకుండా క్రాంట్రాక్టులకోసం చేశారని, సిసిరోడ్ల కూడలి వద్ద కనీసం సప్టాలు నిర్మించి, మురికి నీరు సజావుగా వెళ్ళేందుకు చర్యలు తీసుకోలేదని, తద్వారా ఇళ్ళలోకి మురుగునీరు చేరుతుందని ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రధాన కూడళ్ళ వద్ద ఫిర్యాదులు సేకరించడానికి ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేస్తే , గ్రామప్రజలు తమ పనులు మానుకొని పంచాయితీ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన అవసరం ఉండదని మరికొందరు సూచించారు. గ్రామస్థుల సూచనల మేరకు అవసరమైన కార్యక్రమాలను, నిధులనుబట్టి చేపట్టి సాధ్యమైనంతవరకు పంచాయితీని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యంపివో రామారావు, పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ,కక్కిరాల రమేష్, అంగన్‌వాడీ టీచర్స్. ఆశాలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రైతన్నకు "రైతు భరోసా" అందేనా.!

**నెలలు గడుస్తున్నా జమకాని పైసలు**
**అవస్థలు పడుతున్న రైతు సోదరులు**
**స్పష్టత ఇవ్వని అధికారులు**

**దమ్మపేట, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సోదరులకు పెట్టుబడి సాయం కింద రైతుభరోసా ప్రకటించింది. రైతుల ఖాతాల్లో జమ కావల్సిన నగదు విషయంలో ప్రభుత్వం రోజులు గడుపుతూ నేటికి జమ చేయక పోవడంతో రైతుభరోసా అందేనా అనే మీమాంసలో రైతులు కొట్టిమిట్టాడుతున్నారు. పథకం డబ్బుల జమ ప్రక్రియ నత్తనడక సాగడంతో రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు(పంట పెట్టుబడి మద్దతు పథకం) అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ వలన ఆగడం జరిగింది. అయితే పెట్టుబడి సాయం ఎన్నికల రిజల్ట్ వచ్చిన వెంటనే రైతుల ఖాతాల్లో జమ అవుతాయని ఎదురు చూసిన రైతులకు ఎదురు చూపులే మిగిలాయి. నేటికి ఆ డబ్బులు జమ కాలేదు. కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలు ప్రకటించిన విధంగా కాకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన విధంగానే ఈ సీజన్‌లో ఎకరానికి రూ.5వేల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయడానికి పచ్చజెండా ఊపింది. అయితే ఈ రైతు భరోసా పథకంపై ఇప్పటి



వరకూ ఎలాంటి విధి విధానాలను రూపొందించలేదు. దీని కారణంగా పాత పద్దతినే రైతులకు డబ్బు జమచేసే ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. మరో మూడు రోజుల్లో జమ, మరో నాలుగు రోజుల్లో జమ అనే ప్రకటనలు తప్ప రైతుల ఖాతాల్లో జమ చేసిన దాఖలాలు లేవు. మొదట్లో ఎకరం లోపు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో మాత్రమే రైతుబంధు డబ్బులను జమ చేసినట్లు తెలుస్తోంది. అవికూడా అందరికి పడలేదని కొంత మంది చెబుతున్నారు. అయితే యాసంగి సీజన్ ప్రారంభం రెండు నెలలు దాటినా రైతులకు పెట్టుబడి సాయం ఇప్పటి వరకూ అందలేదు. దీంతో పెట్టుబడికి డబ్బులు లేక ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అప్పులు చేస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ రైతుబంధు సాయం కోసం ఎదురు చూస్తున్నారు. చాలా మంది రైతులు రైతుబంధు రూపంలో పంట సాయం వస్తుందనే నమ్మకంతో దళారుల వద్ద అప్పులు తీసుకువచ్చి పంటలను సాగు చేసుకుంటున్నారు. ఇప్పటికి రైతుబంధు అందక పోవడంతో తెచ్చిన అప్పులపై వడ్డీ పెరుగుతున్నాయని రైతులు చింతుస్తున్నారు. ఈ క్రమంలో ఆ రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. అయితే ప్రభుత్వం వెంటనే రైతులకు కూడా పంట సాయం ఖాతాలో జమ చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

స్పష్టత ఇవ్వని అధికారులు:

రైతులకు అందించే పెట్టుబడి సాయం విషయంలో సంబంధిత వ్యవసాయ అధికారులు కూడా సరైన స్పష్టత ఇవ్వలేక పోతున్నారు. మండల వ్యవసాయ అధికారులను రైతులు కలిసి పంట పెట్టుబడి సాయం రైతు భరోసా మా ఖాతాల్లో ఎప్పుడు జమ అవుతుందని ప్రశ్నించినప్పటికి అధికారుల నుండి సరైన సమాధానం రావడం లేదు. త్వరలో పడతాయని చెబుతూ మాట దాటేస్తూ చేతు లెత్తేస్తున్నారు. దీంతో రైతుల గోస ఆగమ్యగోచరంగా తయారైంది.

## పంచాయతీల్లో పారిశుద్ధ్య వారోత్సవాలు

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నేటి నుండి ఈనెల 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలకు శ్రీకారం చుట్టింది.పంచాయతీల సర్పంచ్‌లకు పదవీకాలం పూర్తి కావడంతో ప్రత్యేక అధికారులను ఉన్నతాధికారులు పంచాయతీలకు కేటాయించారు. ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా నియమించబడ్డ డిఎల్‌పిఓ రాజీవ్‌కుమార్ సమక్షంలో ఇఓ హరికృష్ణ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి పలు అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పంచాయతీకి ప్రత్యేక అధికారిగా కేటాయించబడ్డ డిఎల్‌పిఓను ఎంపిటిసిలు వేముల భారతి, సత్యవరపు తిరుమల, వార్డు సభ్యులు లక్ష్మణరావుల ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో గల సమస్యలను గుర్తించి ప్రత్యేక అధికారులకు తెలపాలని వాటిని వారు



పరిష్కరిస్తారని అన్నారు. అదే విధంగా పేరాయిగూడెం గ్రామ పంచాయతీలో ప్రత్యేక అధికారిగా కేటాయించబడ్డ తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. వారం రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై తహశీల్దార్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి హరి, కోఆప్షన్ సభ్యులు పాషా, కార్యదర్శి శ్రీరామమూర్తి పాల్గొన్నారు.




## పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే





**దమ్మపేట, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ బుధవారం మండలంలో పర్యటించి పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిధిలోని చెల్లమ్మపుగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలు సందర్శించిన జారె పాఠశాలలో సౌకర్యాలను, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులు తయారు చేసిన కిరీటం, గెదను పెట్టుకొని ఆనందపరిచారు. అనంతరం పెద్దగొల్లగూడెం గిరిజన గురుకుల ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే జారె తరగతి గదులను సందర్శించారు. విద్యార్థుల ప్రగతిని పరిశీలించి ప్రతీ ఒక్క విద్యార్థిని మంచిగా చదువుకొని మంచి ఫలితాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజుకు చేరిన క్రీడా పోటీలు



**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త):** నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో గల వ్యవసాయ కళాశాలలో జరుగుతున్న వ్యవసాయ విద్యాలయం అంతర్ కళాశాలల క్రీడాపోటీలు





మూడో రోజుకు చేరుకున్నాయి. బుధవారం పలు విభాగాల్లో విద్యార్థిని, విద్యార్థులకు జరిగిన పోటీలు ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగాయి. బాలురకు అథ్లెటిక్స్‌లో పోటీలు జరిగాయి. క్రికెట్ సెమీఫైనల్ జగిత్యాల-వరంగల్ జట్ల మధ్య జరగ్గా జగిత్యాల టీమ్ గెలిచింది. వాలీబాల్ బాలికల పోటీల్లో అశ్వారావుపేట-రాజేంద్రనగర్ మధ్య జరగ్గా రాజేంద్రనగర్ బాలికలు గెలిచారు. టెన్నికాయిట్‌లో కమ్యూనిటి సైన్స్ కళాశాలపై అశ్వారావుపేట కళాశాల టీమ్ విజయం సాధించింది. చదరంగం, టేబుల్ టెన్నీస్‌లో, బాస్కెట్‌బాల్ పోటీల్లోఅశ్వారావుపేట కళాశాలప్రతిభ కనబర్చింది. ఫుట్‌బాల్‌లో పాలెం జట్టుపై జగిత్యాల జట్టు విజయం సాధించింది.

## దమ్మపేట విద్యార్థిని ప్రశంచిన శాస్త్రవేత్తలు

**దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 07, (ప్రభాతవార్త):** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న రొయ్యల చరణ్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రశంసా పత్రాలు అందుకోవడంతో పాటు పలువురి అభినందనలు అందిపుచ్చుకున్నాడు. రొయ్యల చరణ్ ఇటీవల జాతీయ స్థాయిలో ఢిల్లీలో నిర్వహించిన ఇన్‌స్పైర్‌లో పాల్గొని ప్రతిభా ప్రశంసా పత్రాన్ని అందుకోవడంతో పాటు ఇటీవల హర్యానాలోని పర్వతాబాద్‌లో జరిగిన ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ పాల్గొని ప్రముఖ శాస్త్రవేత్తల ప్రశంసలు అందుకోవడం జరిగింది. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ కలెక్టర్ రాంబాబు, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరా చారి, మండల విద్యాశాఖ అధికారి కె. లక్ష్మీ, జిల్లా సైన్స్ అధికారి ఎస్. చలపతిరాజుల చేతులు మీదుగా చరణ్‌ను అభినందించడంతో పాటు ఉత్తమ భాగస్వామ్య ప్రశంసా పత్రాన్ని అందజేశారు. చరణ్ గైడ్ టీచర్ సతీష్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. ఉషారాణి, ఎస్‌కె. మస్తాన్ అలీ, రాంబాబు భాస్కరాచారి, విజయ్‌శేఖర్‌రెడ్డి, రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు చరణ్‌ను అభినందించారు.

# పారిశుద్ధ్యంను పరిశీలించిన ఎంపీడీవో



**కారేపల్లి,ఫిబ్రవరి 7,, ప్రభాతవార్త :** దిగువ ప్రాంతాల్లో వరద పోయే విధంగా తీసుకోవాల్సిన చర్యలను ఎంపీడీవో చంద్రశేఖర్ స్దానిక రైల్వే స్టేషన్ బజారులో పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరేని గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ బుధవారం సింగరేణి గ్రామంలోని రైల్వే స్టేషన్ రోడ్డులోని పారిశుద్యాన్ని పరిశీలించారు. అనంతరం ఖాళీ స్దలంలో ఉన్న మొక్కలు, సమీప ఇళ్ళలోని మురుగునీరు ఖాళీ స్దలంలోకి రావడం గమనించారు. ఈ సంరద్భంగా శిధిలావస్దకు చేరిన పలు భవనాలకు నోటీసులు ఇచ్చారా అని పంచాయితీ సిబ్బందిని ఆరా తీశారు. కాగా శివాలయం వద్ద గ్రామంలోని పలు కాలనీల నుంచి వచ్చే వరద నీరు పెద్ద చెరువుకు వెళ్ళే కల్వర్టు రైల్వే అధికారులు గత సంవత్సరం జరిగిన మరమ్మత్తులలో మూసివేయడంతో భారీ వరదకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో అప్పటికప్పుడు తాత్కాలికంగా సమస్యను ఎంపీడీవో పరిష్కరించారు. ఇటీవల కాలంలో సైతం రైల్వే శాఖ మరమ్మత్తులు నిర్వహించిన నేపథ్యంలో మరల అదే కల్వర్టును పూర్తిగా మూసివేసింది. దీంతో సంఘటన స్దలాన్ని పరిశీలించిన ఎంపీడీవో స్టేషన్‌లోని స్టేషన్ మాస్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్చించాల్సిన అధికారుల గురించి వివరాలు అడిగి తెలుసుకుని, ఒక అధికారితో చరవాణిలో మాట్లాడారు. కాగా సంఘటన స్దలానికి చేరిన గ్రామస్తులు సుమారు 100సంవత్సరాల నుంచి ఈ కల్వర్టు గుండానే వరద నీరు చెరువుకు వెలుతూ ఉంటుందని ఇప్పుడు మరమ్మత్తుల పేరుతో రైల్వే శాఖ మూసి వేశారని ఎంపీడీవోకు తెలిపారు. దీనిపై రైల్వే శాఖ సంబంధిత అధికారులతో చర్చించి ఎవ్వరికి ఏ ఇబ్బంది కలగకుండా శాశ్వత పరిష్కారానికి చొరవ చూపుతనని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి యాకలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి...



**కారేపలి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త** గ్రామ పంచాయితీలు పారిశుద్ద్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతిరోజు చెత్తాచెదారాన్ని తొలగించాలని పంచాయితీ ప్రత్యేక అధికారి ఎంఈవో జయరాజ్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి మండలం సూర్యతండా గ్రామ పంచాయితీలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఇటీవల కాలంలో డెంగ్యూ జ్వరాలు తీవ్రత అధికమౌతుందని వాటి నివారణకై ప్రతి ఇంటికి తిరిగి టైర్లలో నిల్వ ఉన్న నీడును తొలగించాలన్నారు. డెంగ్యూ దోమ శుభ్రమైన నీటితోనే వృద్ధి చెందుతుందని గమనించాలన్నారు. డెంగ్యూ జర ప్రభావంతో సాదారణంగా శరీరంలో ప్లేట్ లెట్స్ పడిపోతాయన్నారు. అనంతరం పంచాయితీలో స్దానిక సమస్యలను తలెత్తకుండా చర్యతు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రోజు పంచాయితీ ట్రాక్టర్ ద్వారా గ్రామాల్లో చెత్నడు డంపింగ్ యార్డుకు తరలించే విధంగా సిబ్బంది చూడాలన్నారు. అదే విధంగా పంచాయితీకి ఆదాయం సమకూర్చె ఇంటి పన్నుల వసూళ్ళు త్వరితగతిన పూర్తి చేయాలని కార్యదర్శికి సూచించారు. వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో నీటి సమస్య తలెత్తకుండా పంచాయితీలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానంగా బోరు ద్వారా నీటిని సమకూర్చే ప్రాంతాల్లో బోర్లు సక్రమంగా పనిచేస్తున్నవా...? లేవా...? అని పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్వి సంతోష్ , ఆశా వర్కర్లు, ఏఎన్ఎం, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకి రాజ్యసభలో స్దానం కేటాయించాలి...



**కారేపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** గిరిజనులకు రాజ్యసభలో సభ్యులుగా అవకాశం కల్పించే విధంగా రాజకీయ పార్టీలు చర్యలు తీసుకోవాలని టీఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నరేష్‌కుమార్ బుధవారం పేర్కొన్నారు. ఈ సంరద్భంగా నన్నయ విశ్వవిద్యాలయంలో టీఎస్ఎఫ్ జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో గిరిజనులకు రాజ్యసభతో పాటు ఎమ్మెల్సీ కేటాయించాలని గిరిజన జాతిలో 35కు పైగా ఉప కులాలు ఉన్నాయని, గిరిజన, లంబాడా, కోయ, ఎరుకుల, ఆదివాసీ, కొండరెడ్డి, కొండదోరా, చంచు, యానాది ఇలాంటి ఉపకులాలు వెనుకబాటుతనానికి గురై అడవి ప్రాంతంలో దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజన్సీ చట్టాలను అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శించొద్దని అదే విధంగా గివరిజనులకి అండగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ ఉంటుందని గిరిజన సదస్సు విజయవంతంకు కృషి చేసని ఉమ్మడి రాష్ట్రాల ప్రతినిధులు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎప్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మల్లి భాస్కర్, ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమయాన్ని వృదా చేయక ప్రత్యేక శ్రద్ద అలవర్చుకోవాలి....



**కారేపల్లి,ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా పరీక్షల సమయంలో ఏకాగ్రత అలవర్చుకొని శ్రద్ధగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని కారేపల్లి ఎస్సై పి రామారావు బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి మండలంలోని వివిధ పాఠశాలలో 10వ తరగతి విద్యార్ధిని, విద్యార్థులకు ఎస్సై పుష్పాల రామారావు ఆద్వర్యంలో పాఠ్య పుస్తకాలను అందజేశారు. అనంతరం కస్తూరి ఫౌండేషన్ సహకారంతో మండల పరిధిలోని మోడల్ స్కూల్, కస్తూర్బా విశ్వనాధపల్లి, పేరుపల్లి, గేట్ కారేపల్లి ఆశ్రమ బాలికల పాఠశాలలో సుమారు 250 మంది విద్యార్ధిని, విద్యార్థులకు 10వ తరగతి తెలుగు, ఇంగ్లీష్ మీడియం పాఠ్యపుస్తకాలను కారేపల్లి ఎస్సై పి రామారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.... ఈ విద్యా సంవత్సరంలో మార్చిలో జరుగు పబ్లిక్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశామని అన్నారు. విద్యార్ధినీ, విద్యార్థులకు ఈ 40రోజుల సమయాన్ని సద్వినియోగపరుచుకొని ప్రత్యేక శ్రద్దకు కనబరచుకొని ఉత్తమ ఫలితాలను సాధించాలని అన్నారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు సంసిద్ధమవుతూనే ఆయా తరగతుల్లో ఉత్తమ ర్యాంకులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు

**కారేపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకుడు దాసరి ఐలయ్య కుమార్తె ఓణీల వేడుకలో ఉసిరికాయలపల్లి గ్రామంలో బుధవారం జరుగగా కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ మహిళా ఉపాధ్యక్ష/రాలు పగడాల మంజుల పలువురు నేతలు ఆశీర్వదించారు. ఈత కార్యక్రమంలో కాంగ్రెరస్ నాయకులు పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, జి హర్ష, జి రాజేష్, రాజ్‌కుమార్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.




## నాలుగు పంచాయితీలకు గాంధీనగర్ ఎస్‌బిఐ సేవలు

## నేటి నుండి బెల్గావి ఎక్స్‌ప్రెస్ గాంధీనగరంలో ఆల్టింగ్



**కారేపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** సింగరేణి మండలం గాంధీనగర్ ఎస్‌బిఐ బ్యాంకు పరిధిలోకి మరో 4గ్రామ పంచాయితీల ప్రజలకు సేవలు అందించడానికి బ్యాంక్ అధికారులు అవకాశం కల్పించినట్లు గాదెపాడు గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి బుధవారం పేర్కొన్నారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ.... సింగరేణి మండలం గాంధీనర్ ఎస్‌బిఐ బ్యాంకులో ఇప్పుడు ఉన్న గ్రామ పంచాయితీలకు అదనంగా మరో 4గ్రామ పంచాయితీలు విశ్వనాథపల్లి, ఉసిరికాయపల్లి, తొడిదలగూడెం, టేకులగూడెం గ్రామ పంచాయితీల ప్రజలు గాంధీ నగర్‌లో గల ఎస్‌బిఐ బ్యాంకులో ఇక నుంచి లావాదేవీలు జరుపుకోవాలని, దీనికి సంబంధించి బ్యాంక్ అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు 4 గ్రామ పంచాయితీలలో 2రోజుల క్రితమే గ్రామాల్లో టమక వేయించడం జరిగిందని, ఈ 4 గ్రామ పంచాయితీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అదే విధంగా ఈనెల 5వ తేదీ నుంచి ప్రారంభమైన బెల్గాని సికింద్రబాద్ టూ భద్రాచలం రోడ్డు ట్రైన్‌కు కారేపల్లి , గాంధీపురం రైల్వే స్టేషన్లలో హోల్డింగ్ లేదు. గతంలో గాంధీపురంలో ఈ రైలు హోలింగ్ ఉంది. ఈ విషయమై సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి రైల్వే అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు వెంటనే స్పందించిన రైల్వే అధికారులు ఈ నెల 8వ తేదీ నుండి గాంధీపురంలో హోల్డింగ్ ఇస్తున్నట్లు రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామ సభ నిర్వహించని ప్రత్యేక అధికారి

### ఎంపీడీవో మందలింపుతో ఆలస్యంగా నిర్వహణ

**కారేపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు నిర్వహించాలని ఆదేశించిన క్రమంలో బుధవారం మండలంలోని పలు గ్రామపంచాయితీలలో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. దీనికనుగుణంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలు ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో స్దానిక పంచాయితీ కార్యదర్శులు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని విశ్వనాధపల్లి, కోమట్లగూడెం, కొమ్ముగూడెం, గిద్దవారిగూడెం గ్రామ పంచాయితీలకు ప్రత్యేక అధికారిగా ఉన్న మండల నీటి పారుదల శాఖ ఏఈ హిబిబ్ గ్రామ సభ సంగతి మర్చిపోయారు. ఉదయం నిర్వహించాల్సిన గ్రామ సభ నిర్వహించకపోవడం, ప్రత్యేక అధికారి సైతం ఆయా పంచాయితీలలో ఎక్కడ అందుబాటులో లేకపోవడంతో సదరు గ్రామపంచాయితీలకు చెందిన కార్యదర్శులు, ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ దృష్టికి తీసుకొని వెళ్ళారు. దీంతో విచారించిన ఎంపీడీవో ప్రత్యేక అధికారి హాబీబ్‌ను తీవ్రంగా మందలించడంతో అప్పటికప్పుడు సమాయత్తమై గ్రామ సభలు నిర్వహించారు. అనంతరం హబీబ్ గ్రామసభలు నిర్వహించని విషయంపై ఎంపీడీవోను వివరణ కోరగా.... హభీవ్ గ్రామసభలు నిర్వహించని విషయం వాస్తవమేనని, పంచాయితీ కార్యదర్శులు తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి హబీబ్‌తో మాట్లాడి గ్రామ సభల నిర్వహణకు ఆదేశాలు జారీ చేశానని, అన్ని చోట్ల గ్రామ సభలు జరిగాయిని పేర్కొన్నారు.

## బాల్క సుమన్ వ్యాఖ్యలు ఉప సంహరించుకోవాలి...

**కారేపలి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పై టీఆర్ఎస్ నేత బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యాలు ఉప సంహరించుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, సురేంద్ర, మనియార్ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ముఖ్యమంత్రిపై బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సభ్యత, సంస్కారం లేకుండా ఇష్టం వచ్చిన రీతిలో వ్యాఖ్యాలు చేసిన సుమన్ బే షరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. నీ వయస్సుకు ముఖ్యమంత్రి వయస్సుకు ఇచ్చే మర్యాద ఇదేనా అని అన్నారు.

# సింగరేణిలో తొలి లక్ష్యాన్ని సాధించిన కిష్టారం ఓసీ



*సత్తుపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:*

రాష్ట్రంలోని సింగరేణుల వ్యాప్తంగా ఓపెన్ కాస్టు గనులలో సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను ప్రప్రథమంగా సత్తుపల్లి మండలం, కిష్టారం ఓపెన్ కాస్టు గని 83 రోజులు ముందుగానే సంస్థ ఇచ్చిన లక్ష్యాన్ని అధిగమించి చరిత్ర సృష్టించింది. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం కొత్తగూడెం జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలం, కిష్టారం ఓపెన్‌కాస్టు గనిలో మల్టీ డిపార్ట్‌మెంట్ టీం సభ్యుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందదర్భంగా ఎస్ఓ -2 జిఎం జివి కోటిరెడ్డి, డిజిఎం (ఐఈడి)ఎన్. యోహాన్‌లు మాట్లాడుతూ సింగరేణి సంస్థలోని ఉద్యోగులందరూ నాణ్యమైన ఉత్పత్తి చేస్తూ వినియోగదారులకు అందించేందుకుగాను నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్ధవంతంగా, నిజాయితీగా నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పధంతో టీమ్‌లుగా ఏర్పడి పని చేయడం జరుగుతుందని వివరించారు. అందులో భాగంగానే ఈ ఆర్థిక సంవత్సరంలో కిష్టారం ఓసికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని ఎటువంటి యాక్సిడెంట్ లేకుండా 83 రోజులు ముందుగానే ఉత్పత్తి సాధించి ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థలోనే మొదటిగా నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన కిష్టారం మల్టీ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులందరికీ సింగరేణి సంస్థ అభివనందనలు తెలియజేయడం జరిగింది. ఇదే స్ఫూర్తితో రాబోయే ఆర్థిక సంవత్సరంలో కూడా కిష్టారం ఓసికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించి సంస్థ అభివృద్ధికి తోడ్పాలన్నారు. మన సంస్థ, మన గని మన బాధ్యతలను గురించి తెలియజేసే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం మన స్థితి గతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సంస్థ ఉత్పత్తి మరియు ఉద్యోగులు సంక్షేమం కొరకు సింగరేణి సంస్థ కొరకు తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ -2 జిఎం జివి. కోటిరెడ్డి, ఎజిఎం (ఫైనాన్స్) కె. హనాసుమలత, డిజిఎం (ఐఈడి)ఎన్. యోహాన్, పర్సనల్ మేనేజర్ బి. శివకేశవరావు, కిష్టారం ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ ఎంవి. నర్సింహారావు, ప్రాజెక్టు ఇంజనీర్ టి. రమణరావు, మేనేజర్ బి. రామకృష్ణ, రక్షణ అధికారి గోపికిషోర్, సంక్షేమ అధికారి వి. సంధీప్, ఇతర ఉద్యోగులు సూపర్‌వైజర్లు మరియు అధికారులు, యూనిట్లు ప్రతినిధులు పాల్గొన్నారు.




## జేవీఆర్ డిగ్రీ కళాశాలలో శ్రమదానం



*సత్తుపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:*

సత్తుపల్లి జేవీఆర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -1 మరియు యూనిట్ -2 ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా. ఎం మాధవి, శ్రీనివాస్ సరేన్ లు బుధవారం శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కళాశాల క్రీడా ప్రాంగణంలో సత్తుపల్లి నివాసితులు వాకర్ ట్రాక్ గా ఉపయోగించే ప్రదేశంలో పెరిగిన పొదలు, ప్లాస్టిక్ వస్తువులను తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు డా. కె. విజయ్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర బృంధం పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ ఏఈ రాజేష్‌కు సన్మానం



*తల్లాడ, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అంబేద్కర్ నగర్ గ్రామ ప్రత్యేక అధికారిగా ఎంపికైన తల్లాడ విద్యుత్‌శాఖ ఏఈ రాజేష్‌ను బుధవారం ఆ గ్రామ మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ కిరణ్‌బాబు గ్రామపంచాయితీ కార్యాలయంలో శాలు వాలు, పూలమాలలతో సన్మానించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి ఉషారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయపూడి కృష్ణారావు, వేల్పుల రామయ్య, సునీత, ప్రమీల, అరుణ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి



*తల్లాడ, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త*

ఈనెల 16వ తేదీన జరుగు పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని భారత కార్మి క సంఘాల సమైక్య (ఐఎఫ్‌టియు) ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్మిక సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగు లేబర్ కోడ్ల, విద్యుత్ బిల్లు రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలనే డిమాండ్లతో దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగే ఈ బంద్‌లో కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె. లాల్‌మియా, సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కొండ వెంకటేశ్వరరావు, మండల నాయకులు నల్లమోతు మోహన్‌రావు, చల్లా నాగేశ్వరరావు, రాచబోయిన సైదులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ స్థలాన్ని పరిశీలించిన మంత్రి పొంగులేటి

*కల్లూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*



కల్లూరులోని ఎన్ఎస్‌పి రోడ్‌లో ఫిబ్రవరి 18న తేదీన జరిగే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాదరెడ్డి కుమారుడు వివాహ రిసెప్షన్ కారక్రమాన్ని పొంగులేటి బుధవారం పరిశీలించారు. 70 ఎకరాలలో ఏర్పాటు చేసిన వివాహ రిసెప్షన్ మండప ఏర్పాట్లను, కార్యక్రమంలో భాగంగా భోజనం ఏర్పాట్లను, అతిథులు రాక తదితర స్టాళ్ళను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు పాల్గొన్నారు.

## గ్రామసభలలో సమస్యలు గుర్తింపు



*కల్లూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో గ్రామపంచాయితీల ఆవరణలలో కార్యదర్శులు, ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, కుక్కల బెడద, కోతుల బెడద నివారణకు ప్రజలకు అనునిత్యం అందరికీ అందుబాటులో ఉండే సౌకర్యాలను అందించేందుకు గ్రామసభలో సమస్యలను తీర్మానం చేశారు. 15వ తేదీ వరక గ్రామీణ సమస్యలను పారిశుద్ధ్య పరిష్కారం కోసం కృషిచేసినందుకు గాను ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ ప్రభాకర్‌రావు, తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడిఓ రవికుమార్, డిప్యూటి తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, డిటి వెంకటేశ్వరరావు, ఏసిడిపిఓ రత్తమ్మ, పలు గ్రామాలలోప్రత్యేకఅధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో గాయపడ్డ వ్యక్తి మృతి

*కల్లూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త*



కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో కోతుల దాడిలో గాయపడ్డ పెరికలపాటి రామారావు (70) బుధవారం మృతిచెందాడు. ఇంటి వద్ద ఇంట్లో నుంచి బయటకు వస్తుండగా చెట్టుపైనున్న కోతులు ఒకేసారి ఆయన మీద దాడిచేసేటప్పుడు పరుగెత్తే సమయంలో కాలు తొంటి విరిగి ప్రమాదానికి గురయ్యాడు. ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## బాల్కా సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



*తల్లాడ, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం తల్లాడలో కాంగ్రెస్ శ్రేణులు శవ యాత్ర నిర్వహించి, బస్టాండ్ సెంటర్లో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాయల రాము, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్ రింగ్ రోడ్డు వద్ద జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ బాల్క సుమన్ అహంభావంతో రేవంత్‌రెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు చేశారని, తక్షణమే బాల్క సుమన్ క్షమాపణలు చెప్పాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎర్రి నరసింహారావు, తూము వెంకట నారాయణ, కాపా రామారావు, తాళ్ల జోసెఫ్, అడపా అనిల్ చౌదరి, మొక్కా బసవయ్య, ఎస్‌కె. యాకుబ్‌పాషా, గోపిగౌడ్, వేముల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 12 నుంచి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణి



*తల్లాడ, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త*

జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షతన టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ రత్న మనోహర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 12 నుంచి 19 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ నులి పురుగుల నివారణ మాత్రలు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో, అంగన్‌వాడీ కేంద్రాలలోని 7416 మందికి వేయడం జరుగుతందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ తప్పకుండా తమ పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను తీసుకునే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుభాషిణి, సూపర్‌వైజర్లు కొత్తా పెద్ద పుల్లయ్య, రోజా కుమారి, అక్తరున్నీసాబేగం, వెంకటేశ్వర్లు, సురేష్ పాల్గొన్నారు.

# భక్తరామదాస ధ్యాన మందిరం నిర్మాణమై నేటికి 63ఏళ్ళు

**-1955లో శంఖుస్థాపన, 1961లో ప్రారంభం**
**-జీవిత చివరికాలం వరకు భద్రాద్రిలోనే గడిపిన 'భక్తరామదాసు'**

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత, ప్రముఖ వాగ్గేయకారుడు, పరమ భక్తాగ్రేసరుడు అయిన భక్తరామదాసు (కంచర్ల గోపన్న) జన్మస్థలమైన నేలకొండపల్లిలోని





భక్తరామదాస ధ్యాన మందిరం నిర్మాణమై పూర్తి అయి నేటికి దాదాపు 63 ఏళ్ళు కావస్తుంది. దీన్ని తొలుత భక్తరామదాసు స్మారక మందిరం గాను, ఆతర్వాత మందిరం పునర్ నిర్మాణ అనంతరం భక్తరామదాస ధ్యాన మందిరంగా నామకరణం చేసారు. 1955లో అప్పటి నేలకొండపలి్ల గ్రామ సర్పంచ్ పెండ్యాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇక్కడి భక్తరామదాసు జన్మస్థలంలో రామదాసు పేరిట స్మారక మందిరం నిర్మించాలనే ఆలోచన కల్గింది. అంతే, గ్రామస్తులతో చర్చించి నిర్ణయించారు. ఈ మందిరం నిర్మాణంకు అప్పట్లో రూ.15వేలు వెచ్చించారు. ఈ మందిరం నిర్మాణంకు 1955 డిసెంబర్ 25వ తేదీన అప్పటి కమీషనర్ డవలప్మెంట్ జహీర్అహ్మద్ ఐఏఎస్ చేతుల మీదుగా శంఖుస్థాపన జరిగింది. 1961 మార్చి 25వ తేదీన మందిరం నిర్మాణం పూర్తి అయ్యింది. దాదాపు 6 సంవత్సరాల 9నెలల కాలంలో మందిరం నిర్మాణం జరిగింది. ఈ మందిరంకు భక్తరామదాసు స్మృతి స్మారక మందిరంగా నామకరణ చేసారు. ఈ మందిరంలో శ్రీసీతారామచంద్ర,లక్ష్మణ స్వామిల విగ్రహలతో పాటు భక్తరామదాసు విగ్రహన్ని ఏర్పాటు చేసారు. అప్పటి నుంచి ఇక్కడి భక్తరామదాసు స్మృతి స్మారక మందిరం ఆలనా, పాలనా స్థానికులే చూస్తున్నారు. ఆతర్వాత 2000 సంవత్సరంలో ఇక్కడి భక్తరామదాసు మందిరం పునర్ నిర్మాణం పనులు చేపట్టారు. అప్పటి జిలా్ల కలక్టర్ గిరిధర్, జిల్లా ఎస్పీ సీతారామాంజనేయులు, జిలా్ల జడ్జీ అప్పారావు ఇక్కడి రామదాసు మందిరం పునర్ నిర్మాణం పనులకు శ్రీకారం చుట్టారు. భక్తరామదాసు ప్రాజెక్టను ఏర్పాటు చేసారు. ఈ ప్రాజెక్టకు చైర్మన్గా ఖమ్మంకు చెందిన ప్రముఖ న్యాయవాది కాటంనేని రమేష్ను నియమించారు. దీంతో మందిరం నిర్మాణం పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. ఈ మందిరంకు భక్తరామదాస ధ్యాన మందిరంగా నామకరణం చేసారు. ఈ పునర్ నిర్మాణ జరిగిన ఈ మందిరంను 2000 ఫిబ్రవరి 20వ తేదీన ప్రముఖ సంగీత విద్వాంసులు డాక్టర్ మంగళంపలి్ల బాలమురళీకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్శాఖా మంత్రిగా ఉన్న ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి, అప్పటి పాలేరు శాసనసభ్యుడు తుమ్మల



నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొనటం గమనార్హం. భక్తరామదాసు ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలనే ధృడ సంకల్పంతో భక్తరామదాసు ప్రాజెక్ట్ పని చేసింది. భక్తరామదాసు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో రామదాసు కీర్తనలను ప్రముఖ గాయకులు మంగళంపలి్ల బాలమురళీకృష్ణ, ఎస్పీబాలసుబ్రమణ్యం, జానకి, సుశీల తదితర గాయకుల చేత ఆలపింప చేసిన కీర్తనల సిడిలను తయారు చేసి విస్తృతంగా పంపిణీ చేసారు. ఒకదశలో భక్తరామదాసు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో రూపొందించిన ఈ కీర్తనల సిడిలను అప్పటి భారత ప్రధాని అటల్బిహారీ వాజ్పెయ్ చేతుల మీదుగా ఆవిష్కరింప చేయటం విశేషం. భక్తరామదాసుకు, భద్రాద్రి రామయ్యకు సంభందించిన తైలవర్ణ రంగుల చిత్రాలను ప్రముఖ చిత్రకారుడు బాపు కుంచె నుంచి జాలువారి అందంగా రూపొందాయి. కొంతకాలం స్థానికుల ఆదరణలో ఉన్న ఇక్కడి రామదాసు మందిరంను ఆతర్వాత దేవాదాయశాఖ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆతర్వాత 2000 సంవత్సరంలో ఇక్కడి భక్తరామదాసు మందిరంను భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం వారు 'దత్తత' స్వీకారం చేసారు. ఇక్కడి భక్తరామదాస ధ్యాన మందిరంలో ప్రతిరోజు శ్రీపంచరాత్రాగమము ప్రకారం ఉదయం 6గంటల నుంచి 10గంటల వరకు నిత్య పూజా కార్యక్రమాలు, సాయంత్రం 6గంటల నుంచి 8గంటల వరకు శ్రీవిష్ణుసహస్రనామ పారాయణం, రామదాసు కీర్తలన ఆలాపన కార్యక్రమాలు ఉంటాయి.

స్థానిక భక్తరామదాస విధ్వత్ కళాపీఠం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది (జనవరి–ఫిబ్రవరి) మాఘశుద్ధ తదియ పూర్వాభాద్ర నక్షత్రయుక్తన శ్రీరామదాసు జయంతి ఉత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహిస్తారు. ప్రతి ఏడాది ఏప్రిల్ 31 లేదా మే 1,2,3 తేదీలలో శ్రీరామదాసు

ఆరాధనోత్సవాలు నాలుగు రోజుల పాటు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పలువురు సంగీత





ప్రముఖుల చేత పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, రామదాసు నవరత్న కీర్తనల ఆలాపనలు, రామదాసు రచించిన దాశరధి శతకం పద్య పోటీలను నిర్వహిస్తారు. ప్రతి ఏడాది ఉగాది పర్వదినాన ఇక్కడి రామదాసు మందిరంలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. శ్రీరామనవమిని పురస్కరించుకుని శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహిసారు. ధనుర్మాసంలో ప్రత్యేక



పూజలు, దసరా పర్వదినాన స్వామి వారి పారువేట నిర్వహిస్తారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాతరాష్ట్ర సా ంస్కృతిక విభాగం తరుపున ఇక్కడి భక్తరామదాస ధ్యాన మందిరంకు భక్తరామదాసు విగ్రహన్ని అందచేసారు. 1620లో మాఘశుద్ధ తదియన భక్తరామదాసు నేలకొండపలి్లలో జన్మించినట్లు భద్రాద్రి దేవస్థానం వారి భావన. 1650లో పాల్వంచ తహసీల్దార్గా భక్తరామదాసు పని చేసారని, 1665 నుంచి 1677 వరకు ఆయన గోలా ్కండ కోటలో బంధీఖానాలో ఉన్నారని, 1687 వరకు ఆయన జీవించి ఉన్నారని చరిత్రకారుల అభిప్రాయం. గోల్కొండ కోట నుంచి భక్తరామదాసు విడుదలైన తర్వాత నేలకొండపలి్లకి తిరిగి రాలేదని, జీవితకాలం చివరి వరకు భక్తరామదాసు భద్రాచలంలోనే గడిపినట్లు చరిత్రకారుల అభిప్రాయం.




## కాయిన్స్ మేళా విజయవంతం




*నేలకొండపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నేలకొండపల్లి బ్రాంచ్, కరెన్సీ చెస్ట్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో బుధవారం నేలకొండపల్లి లోని ఖమ్మం–కోదాడ ప్రధాన రహదారి లో గల పెట్రోల్బంక్ వద్ద నిర్వహించిన కాయిన్స్ మేళా విజయవంతమైంది. ఈ కాయిన్స్ మేళాలో రూ.1, రూ.2, రూ.5 కాయిన్స్ ఎక్చేంజ్ రూపంలో బ్యాంక్ ఖాతాదారులకు, ప్రజలకు ఇవ్వడమైంది. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ నేలకొండపల్లి బ్రాంచ్ మేనేజర్ రాజేశ్వరరావు, బ్యాంక్ అధికారి వంగవీటి లక్ష్మణకుమార్, బి.వాసు, కరెన్సీ చెస్ట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్ణీత ధరలలోనే ఎరువులను విక్రయించాలి



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:*

రైతులకు నిర్ణీత ధరల లోనే ఎరువులను విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారిణి వై.విజయనిర్మల వెల్లడించారు. ఎరువుల విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కల్గించవద్దని ఆమె చెప్పారు. ఫెర్టిలైజర్ ఇన్వెంటరీ వెరిఫికేషన్ సిస్టమ్లో భాగంగా బుధవారం నేలకొండపల్లి గ్రామం లోని మన గ్రోమోర్ సెంటర్, శ్రీనివాస ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ అండ్ జనరల్ మర్చంట్స్, మంగాపురంతండా లోని శ్రీరామ ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, శ్రీతిరమల ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ ఎరువుల దుకాణాలు, నాచేపల్లి పిఏసిఎస్ గోడోన్లను ఆమె తనిఖీ చేసారు. రైతులకు ఎరువులను ఇ–పిఓఎస్ మెషిన్ ద్వారా రైతు ఆధార్కార్డు నెంబర్ వేసి రైతు వేలిముద్రను వేయించి బిల్లు వ్రాసి రైతు సంతకం తీసుకుని అమ్మాలని ఆమె చెప్పారు. ప్రతి రోజు స్టాక్ రిజిష్టర్ వ్రాసి గోడౌన్ నిల్వలను సరి చూసుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, ఏఇవోలు పాల్గొన్నారు.

## 11 నుంచి రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలు

*ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త*



ఈనెల 11, 12 తేదీల్లో ఖమ్మం నగరంలో టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో జరగనున్న రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభల్ని విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వీరబాబు కోరారు. ఖమ్మం రూరల్ మండలం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఏదులాపురం, ఎజిహెచ్ గొల్లగూడెం, ఆరెకోడు, ఆరెంపుల, కొండాపురం ఉన్నత పాఠశాలలో సందర్శించి మహాసభల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు పంజాల ఐలయ్య, యాదగిరి, గణేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పండ్లు పంపిణీ

*ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త*



వెంకటగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం పంపిణీ చేశారు. పలుసమస్యలను గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. స్కూల్ ప్రహారీ గోడ నిర్మాణంతో పాటు తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు. పాఠశాలకు కావల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలకు స్వచ్ఛ మైన తాగునీరు సౌకర్యం అందించేందుకు ప్రణాళికలు రచిస్తున్నామ న్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆకస్మికంగా తనిఖీ చేస్తానని మంత్రి తెలిపారు.

## రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి వేడుకలు

*చర్ల ప్రభాతవార్త:*

కలివేరు గ్రామంలో మాతా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. బీఎస్పీ మండల అధ్యక్షులు కూరపాటి వీర్రాజు మాట్లాడుతూ.. మాతా రమాబాయి గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని, స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విసంపల్లి అరుణ, నవీన్, విసంపల్లి నరసింహారావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై టాస్క్ఫోర్స్ పోలీసుల దాడులు

***బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*** సోంపల్లి గ్రామం శివారులో పేకాట స్థావరాలపై జిల్లా టాస్ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. ఈ దాడుల్లో తొమ్మిది మందిని అదుపులోకి తీసుకొని వారి దగ్గర నుండి రూ.60 వేలు నగదు, 8 సెల్ ఫోన్లు జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా హెచ్ఎంలు కృషి చేయాలి






- ఉతీనతర్ణత శాతంలో జిల్లాను మొదటి ఐదు స్థానాలలో ఉంచాలి
- మిగిలిన 40 రోజులు ఎంతో ముఖ్యం
- గత ఏడాది 50 శాతం కంటే తక్కువ ఉత్తీర్ణత రావడానికి గల కారణాలపై సమీక్ష
- ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 7 - ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షల్లో జిల్లా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని అధనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.రాంబాబు అన్నారు. బుధవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు, హెచ్ఎంలతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి కనీసం పాసయ్యే విధంగా చూడాలన్నారు. పరీక్షలు ప్రారంభమయ్యే నాటికి 2 లేదా 3 సార్లు విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు వారికి వివరించాలని అన్నారు. ఉత్తీర్ణత శాతంతో జిల్లాను మొదటి ఐద స్థానాల్లో ఉంచాలని, దాని సాధన కోసం ఈ 40 రోజులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కష్టపడాలన్నారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు అత్యవసరమైతే ఉన్నతాధికారుల అనుమతితో సెలవు మంజూరు చేయించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లు ఉన్నారని, ప్రతీరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. అంతకుముందు గత ఏడాది 50 శాతం కంటే తక్కువ ఉత్తీర్ణత రావడానికి గల కారణాలను విశ్లేషించారు. అదే విధంగా వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రధానోపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకుఆన్నరు. వర్క్ సర్దుబాటులో భాగంగా ఇతర పాఠశాలలకు కేటాయించిన ఉపాధ్యాయులను గురువారం సాయంత్రం లోపు రిలీవ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర చారీ, పరీక్షల సహాయ కమీషనర్ మాధవరావు, ఎంఈవోలు, సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్లు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

# సిటీస్టైల్ జిమ్ క్రీడాకారుడిని సన్మానించిన జిల్లా ఎస్పీ



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** డిశంబర్ నెలలో ముంబైలో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన గాలి రామ్మోహన్‌రావు అనే క్రీడాకారుడు బంగారు పథకం సాధించినందుకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ అభినందించడం జరిగింది. గతంలో జరిగిన నాలుగు జాతీయ స్థాయి పోటీలలో కూడా ఈ రామ్మోహన్‌రావు బంగారు పథకాలు గెలుచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .. ఇంటర్నేషనల్ పోటీలలో కూడా రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జీమ్ కోచ్ జీ.వీ.రామిరెడ్డి పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో విస్తృతంగా పల్లెకు పోదాం కార్యక్రమం

- పాల్గొన్న రాష్ట్ర మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు గీతామూర్తి





**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో పల్లెకు పోదాం, గావ్ ఛలో అభియాన్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమారికి బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు గీతామూర్తి పాల్గొన్నారు. ముందుగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దర్శనం చేసుకున్నారు. అనంతరం పలువురు నాయకులను కలిసి సన్మానించారు. అదేవిధంగా మరద్ థెరిస్సా డిగ్రీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు దేశ భవిష్యత్తు గురించి ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం అభయాంజనేయ స్వామి గుడి దగ్గర ఉన్న గోదావరి మాత విగ్రహం, భద్రుడి విగ్రహాలను శుద్ధి చేసి ఆ ప్రాంతంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మారావు, మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ముక్కెర కోటేశ్వరి, మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్, చెల్లుబోయిన వెంన్న, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, నిడదవోలు నాగబాబు, పీసీ కేశవ్, మండల ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్, అల్లాడి వెంకట సుబ్బయ్య, గడ్డం శ్రీహరి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వర్లు, యువ మోర్చా జిల్లా నాయకుడు ములిశెట్టి నిఖిల్, యువ మోర్చా మండల అద్యక్షుడు అన్నం హరీష్, మండల కార్యదర్శులు కనసాని శ్రీనివాస్, దరుసోజు పాండురంగాచారి, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సమీరా, హిజ్జాడ గిరీష్ ఓ సాయి, ఏబీవీపీ నగర కార్యదర్శి అన్నం సాయిలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లు అనంతరాములుకి ఘన నివాళులు

## నివాళులు అర్పించిన మల్లు భట్టివిక్రమార్క దంపతులు

<u>వైరారూరల్, ఫిబ్రవరి07,ప్రభాతవార్త:</u>




వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క పర్య టించారు. స్వగ్రామంలోని శ్రీరామ లింగేశ్వరస్వామి దేవాలయంలో భట్టివిక్రమార్క దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తన సోదరుడు దివంగత నేత మాజీ పిసిసి అధ్యక్షులు మాజీ ఎంపి మల్లు అనంత ్రాములు వర్ధంతి కార్యక్రమం సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క దంపతులు ఆయన సమాధి వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. స్నానాల లక్ష్మీపురం గ్రామంలో మహాశివరానరతి సందర్భంగా జరిగే జాతర, శివపార్వతుల కళ్యాణం ఉత్స వాలకు అన్ని శాఖల అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేయాలని కోరారు. స్నానాల లక్షీనమపురం నుంచి వైరా వరకు నూతనంగా ఏర్పాటు చేస్తున్న ప్రధాన రహదారిని పరిశీలించి రహదారిని మహాశివరాత్రి వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, బొర్రా రాజశేఖర్, మున్సి పాల్ చైర్మన్ సూతకాని జైపాల్, కాంగ్రేస్ పార్టీ నాయకులు శీలం వెంకటనర్సి రెడ్డి, పొదిలి హరినాధ్, చెరుకూరి కిరణ్, కర్నాటి హనుమంతరావు, నూతి సత్యనారాయణ, మల్లు రామకృష్ణ, దొడ్డా పుల్లయ్య, లోకేష్‌యాదవ్, దొబ్బల సౌజన్య, పమ్మి అశోక్, ఏదునూరి సీతారాములు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# 16న జరిగే భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ సంఘం భద్రాచలం పట్టణ కమిటీ ఆద్వర్యంలో భద్రాచలం లేబర్ ఆఫీసర్ ఏ.రవికు ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మె నోటీసు అందించడం జరిగింది. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి, పట్టణ కన్వీనర్ ఎం.బీ.నర్సా రెడ్డి మాట్లాడుతూ .. బీజేప ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరించి పెట్టుబడిదారులు అనుకూలమైన చట్టాలు తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తుందని భవన నిర్మాణ భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డును నిర్వీర్యం చేస్తూ దళారులకు తలుపులు బార్లు తీస్తుందని పని గంటలు పెంచుతూ కార్మికుల నడ్డి విరుస్తుందని వెల్ఫేర్ బోర్డ్ ద్వారా రావాల్సి న సదుపాయాలను కార్మికులకు అందజేయట్లేదని బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనేక చట్టాలను సవరించిందని, వలస కార్మికుల చట్టం, కనీస చట్టం పనిగంటలు, సామాన్యులు బతకకుండా చేసే తదితర చట్టాలను నామరూపాలు లేకుండా చేసునందని, ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను నిరసనగా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో సమస్త కార్మిక వర్గం ప్రజానీకం అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని, అందులో భాగంగా భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ అన్ని రంగాల కార్మికులు, భారత్‌భంద్‌లో పాల్గొని స్థానిక ఎండీవో కార్యాలయం నుండి ప్రారంభమయ్యే భారీ ప్రదర్శన ర్యాలీలో భారీ సంఖ్యలో పాల్గొంటారని అన్నారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వై.వీ.రామారావు, ఎస్కె జాకీర్, అప్పారి రాము, పిట్టల రాజబాబు, గుమ్మడి రాజబాబు, లంక శ్రీనివాస్, గిరి, ఒల్లెపు వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.